RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 278 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | ఆదివారం, మే,3, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/-

MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 278 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Sunday, May, 3, 2026 | PAGES : 8 RS : 4 /-



### స్వాంత్ శర్మని గాయపరిచిన

## ఘటన అదేనా..?

గౌహాతి, : అస్సాం రాజకీయ ముఖచిత్రంపై హిమంత బిశ్వ శర్మ అనే పేరు ఇప్పుడు ఒక తిరుగులేని శక్తిగా మారింది. 2026 అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ అంచనాలు చూస్తుంటే, అస్సాంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి కోలుకోలేని దెబ్బ తిన్నట్లు కనిపిస్తోంది. ఒకప్పుడు కాంగ్రెస్‌లో కీలక నేతగా ఉండి, నేడు బీజేపీని వరుసగా మూడోసారి అధికారంలోకి తీసుకువస్తున్న హిమంత ప్రస్థానం భారత రాజకీయాల్లోనే ఒక అరుదైన అధ్యాయం. హిమంత బిశ్వ శర్మ రాజకీయ జీవితంలో 2015వ సంవత్సరం అత్యంత కీలకమైనది. కాంగ్రెస్ పార్టీలో ఉండగా అస్సాం సమస్యలపై చర్చించేందుకు రాహుల్ గాంధీని కలిసినప్పుడు .. రాహుల్ గాంధీ వారి మాటలు వినకుం డా తన పెంపుడు కుక్క కి బిస్కెట్లు వేయడంలో నిమగ్నమయ్యారు. కుక్కలకు బిస్కెట్లు వేస్తున్న అదే ప్లేటులో ఉన్న బిస్కెట్లను అస్సాం నేతలకు కూడా ఆఫర్ చేశారు. ఇది హిమంత ఆత్మాభిమానాన్ని దెబ్బతీసింది.

### తృణమూల్ గుండాల అరాచకం..

## రీపోలింగ్‌లో హింస..



**కోల్‌కతా,మే 02:**: మే 4న వెస్ట్ బెంగాల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఇదిలా ఉంటే రెండో దశలో కొన్ని పోలింగ్ కేంద్రాల్లో అక్రమాలు జరిగాయని నిర్ధారణ కావడంతో ఈ రోజు బెంగాల్‌లోని రెండు నియోజకవర్గాల్లోని 15 సెంటర్లలో రీపోలింగ్ నిర్వహించారు. అయితే, ఈ పోలింగ్‌లో తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) గుండాలు అరాచకం సృష్టించారు. ముఖ్యంగా స్థానికుల్ని టార్గెట్ చేస్తూ హెచ్చరికలు చేశారు. దీంతో స్థానికులు ఆందోళన చేశారు. మగ్రాహత్ పశ్చిమ్, డైమండ్ హార్బర్ నియోజకవర్గాల్లోని 15 బూత్‌లలో రీపోలింగ్ జరుగుతున్న తరుణంలో అల్లర్లు చోటుచేసుకున్నాయి. టీఎంసీ కార్యకర్తల నుంచి బెదిరింపులు వస్తున్నాయని స్థానికులు శనివారం దక్షిణ 24 పరగాణాల జిల్లాలోని ఫల్తాలో నిరసన చేపట్టారు. ఫల్తాలో తిరిగి పోలింగ్ నిర్వహించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. భద్రతను పెంచడానికి ఈ ఏరియాలో కేంద్ర బలగాలను మోహరించాలని కోరారు. ఉద్రిక్తతలు పెరగడంతో కేంద్ర బలగాలు ఆ ప్రాంతంలో మోహరించాయి.



### సుప్రీంలో మమతా బెనర్జీకి

## చుక్కెదురు

## కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయమే సుప్రీం

న్యూఢిల్లీ,మే2 : సుప్రీంకోర్టులో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఓట్ల లెక్కింపులో కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం మేరకు నడుచుకోవాల్సిందేనని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై టీఎంసీ నేతలు నమ్మకం ఉంచాలని సుప్రీం ధర్మాసనం పేర్కొం ది. పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో పర్యవేక్షకులుగా కేవలం కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను మాత్రమే ఎలక్షన్ కమిషన్ నియమించడాన్ని సవాలు చేస్తూ టీఎంసీ వేసిన పిటిషన్‌ను కోల్‌కతా హైకోర్టు కొట్టివేసింది. కోల్‌కతా హైకోర్టు తీర్పును టీఎంసీ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. టీఎంసీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ పి.ఎస్. నరసింహ, జయమాల్య బాగ్చీలతో కూడిన ప్రత్యేక ధర్మాసనం తాజాగా విచారిం చింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా తమకు వ్యతిరేకంగా వెళ్తారనే టీఎంసీ వాదన సరికాదని ధర్మాసనం పేర్కొంది.



## మళ్లీ తెరపైకి.. తుమ్మిడి హెట్టి..!

### ఒప్పందానికి తెలంగాణ గ్రీన్ సిగ్నల్ ఈనెల 7న సీఎం రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయి పర్యటన..

నిర్మల్,తెలంగాణ దిశ : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని తుమ్మిడి హెట్టి ప్రాజెక్ట్ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. 200 6లో వైఎస్సార్ శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పక్కనపెట్టి ంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు పూర్తి కోసం పట్టుదలతో ఉన్నారు. మహారాష్ట్రతో ఒప్పందం కుదుర్చుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 7న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాజెక్టు క్షేత్ర స్థాయి పర్యటన ఖరారైంది. అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం అనంతరం, మహా రాష్ట్ర నేతలతో సీఎం చర్చించనున్నారు. ప్రాజెక్టు పూర్తయితే ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల తూర్పు ప్రాంతా నికి భారీ ప్రయోజనం చేకూరు తుంది. 60వేల ఎకరాల వరకు ఆయక ట్టుకు గ్రావిటీ ద్వారా సాగునీరు అందుతుందని రైతాంగం ఆశిస్తోంది.

## నిరుపేద వర్గాలంటే ఎందుకు కక్ష




### - సీయం రేవంత్‌ను ప్రశ్నించిన జీవన్‌రెడ్డి

**హైదరాబాద్,తెలంగాణ దిశ:**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిరుపేద వర్గాలు అంటే ఎందుకు కక్ష అని,రాజ్యాంగ నిబంధనలు పాటించడం నీ బాధ్యత కదా, విద్యా,వైద్యం రాజ్యాంగంలో ప్రాథమిక హక్కు అని బీఆర్ఎస్‌ప్రధాన కార్యదర్శి టి.జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్థిక వెనకబాటు తనంలో ఉన్న విద్యార్థులకు అండగా ఉండేందుకు ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ఆర్ ఫీజు రియంబర్స్‌మెంట్ పథకం తీసుకొచ్చారని దాని ఎందుకు కొనసాగించడం లేదని నిలదీశారు. శనివారం తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడుతూ ఇంటర్ నుండి పోస్ట్ మెట్రిక్ చదివే వారికి లక్షలాది మంది విద్యార్థులకు బోధనకోసం ఈ పథకం ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఈ పథకం మరింత పటిష్టంగా అమలు జరిగిందన్నారు.



### యాక్షన్ మోడ్ లోకి

## కేటీఆర్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** రంగంలోకి కేటీఆర్.. ఫస్ట్ స్టెప్‌లోనే సంచల న నిర్ణయం! బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌కు.. 'సంపూర్ణ బాధ్యతలు' అప్పగిస్తున్నట్టు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించిన 24 గంటల్లోనే కేటీఆర్ రంగంలోకి దిగిపోయారు. బీఆర్ ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్ కు.. 'సంపూర్ణ బాధ్యతలు' అప్ప గిస్తున్నట్టు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించిన 24 గంటల్లోనే కేటీఆర్ రంగం లోకి దిగిపోయారు. రాష్ట్ర స్థాయి కమిటీని అలానే ఉంచి.. జిల్లా, మండల స్థాయి కమిటీలను వెంటనే రద్దు చేశారు. ఇదేసమయంలో తన విచక్షణ మేరకు కీలక నేతలను ఎంపిక చేసి బాధ్యతలు అప్పగించారు.

### ఫోన్ ట్యాప్ చేసిన వారే

## విమర్శలు చేస్తే ఎలా

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ఫోన్ ట్యాపింగ్ చేసిన వారే ఇప్పుడు ఫోన్ ట్యాపం అంటూ ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఖైరతాబాద్ ఎమ్మె ల్యే దానం నాగేందర్ ఎద్దేవా చేశారు. గతంలో జరిగిన ఫోన్ ట్యాప్ వ్యవ హారంపై సమాధానం చెప్పాలన్నారు. కానీ దానికి సమ్మాదనం చెప్పకుండా బురదజల్లడం సరికాదన్నారు. బీఆర్ ఎస్ నేతలు కావాలనే రాష్ట్ర ప్రభుత్వ ంపై ఆరోపణలు చేస్తున్నారని దానం నాగేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు. బీఆర్ఎస్ నేతలకు అత్యుత్సాహం ఎక్కువైందని విమర్శించారు.





### ఇరాన్ ప్రతిపాదన

## సంతృప్తికరంగా లేదు

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్

వాషింగ్టన్: ఇరాన్‌తో శాంతి ఒప్పందం అంశంలో ఆ దేశం చేసిన ప్రతిపాదన సంతృప్తికరంగా లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. అయితే అమెరికాతో చర్చలు నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి తెలిపారు. ట్రంప్ తాజా వ్యాఖ్యలతో రెండు నెలలు సాగిన యుద్ధంపై ఇంకా ప్రతిష్టంభన నెలకొన్నది. మరో వైపు ఇరాన్ వార్ అంశంలో అమెరికా మిత్రదేశాలు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా కొన్ని చర్యలకు పాల్పడుతోంది. జర్మనీలో ఉన్న సుమారు 5 వేల మంది సైనికులను అమెరికా ఉపసంహరించనున్నది. జర్మనీ ఛాన్సలర్ ఫ్రైడ్‌రిచ్ మెర్జ్ వైఖరిని ఇటీవల ట్రంప్ ఖండించారు. హోర్ముజ్ జలసంధిలో నౌకలను దిగ్బంధనం ఓ పైరెట్ల తరహా కొనసాగుతున్నదన్నారు. ఇరాన్‌కు డీల్ చేసుకోవాలని ఉందని, కానీ ఆ ప్రతిపాదనల పట్ల సంతృప్తి లేదని వైట్‌హౌజ్ రిపోర్టర్లతో ట్రంప్ పేర్కొన్నారు. ఇరానీ నేతలు రెండు మూడు వర్గాలుగా చీలినట్లు ఆయన తెలిపారు. నేను అంగీకరించలేని విషయాలను వాళ్లు అడుగుతున్నారని అన్నారు. కానీ ఫోన్ ద్వారా సంప్రదింపులు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఇరాన్ అణు ఆయుధాన్ని సమీకరించకుండా అడ్డుకుంటామన్నారు.



### సంపన్న అమ్మాయిలే

## టార్గెట్

### ఇన్‌స్టా వేదికగా వలపు వల ట్రాప్ చేసి లక్షల్లో వసూళ్లు ఇద్దరు కేడీల్లో ఒకరి అరెస్ట్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**ఇన్‌స్టాగ్రామ్ వేదికగా యువతు లను,ముఖ్యంగా సంపన్న కుటుంబాలకు చెందిన అమ్మాయిలను మాయమాటలతో ట్రాప్ చేసి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న ముఠా గుట్టును జూబ్లీహిల్స్ పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న అర్జున్, అతని సోదరుడు రాజీవ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ముఠాలో అర్జున్, రాజీవ్‌ను ప్రధాన సూత్రధారులుగా గుర్తించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆకర్షణీయమైన ప్రొఫైల్‌ను మెయింటెన్ చేస్తూ అమ్మాయిలను బుట్టలో వేసుకోవడం నిందితుల ప్లాన్ అని పోలీసులు చెప్పారు. ఇప్పటికే పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ మోసాల్లో రాజీవ్ క్రియాశీలకంగా వ్యవహరించాడని పోలీసుల దర్యాప్తులో తేలింది. పరారీలో ఉన్న రాజీవ్‌ను పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బెంగళూరులోపట్టుకున్నారు. నిందితులు యువతులను ట్రాప్ చేయడానికి ఒక పక్కా ప్లాన్ ప్రకారం వ్యవహరించేవారని పోలీసులు తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఖరీదైన కార్లు, బ్రాండెడ్ దుస్తులు, విలాసవంతమైన హోటల్స్‌లో దిగిన రీల్స్, ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసేవారని అన్నారు. తాముకూడా పెద్ద ధనవంతులమని యువతు లను నమ్మించేవారని చెప్పారు. హైదరా బాద్‌లోని విలా సవంతమైన ప్రాంతాలైన బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌ల లో నివసించే సంపన్న కుటుంబాల పిల్లలను ఈ నింది తులుప్రధానంగా లక్ష్యంగా చేసుకునేవారని వెల్లడించారు.

# 384 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక సమావేశంలో పట్నం మహేందర్ రెడ్డి



**కీసర, మే 02, (తెలంగాణ దిశ) :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం కీసరలోని కేబీఆర్ కన్వెన్షన్ లో 384 మంది లబ్ధిదారులకు రూ. 4 కోట్ల 28 లక్షల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారఖ్ చెక్కులను శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పంపిణీ చేసారు. ఇందులో భాగంగా మేడిపల్లిలో 80, మేడ్చల్ లో 27, కీసరలో 50, ఘట్కేసర్ లో 50, శామీర్ పేట్ లో 112, కాప్రాలో 27, మూడు చింతలపల్లిలో 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డిసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్, ఆర్డీఏ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ శిరీష తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి కీసర ఆర్డీఓ రాజేష్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, విద్యుత్,సివిల్ సప్లయ్, హౌసింగ్ శాఖల అధికారులు తమ తమ శాఖల పరిధిలో అమలవుతున్న పథకాల పురోగతిని వివరించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా, వేగవంతంగా అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని నేతలు తెలిపారు. సమావేశం ద్వారా స్థానిక సమస్యలపై చర్చించి, పరిష్కార మార్గాలను సూచించారు.



# ఈసీఐఎల్‌లో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులు

**కుషాయిగూడ, మే 02 (తెలంగాణ దిశ) :** ఈసీఐఎల్ లోని ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జేఏసీ నాయకులు విజయ్‌కుమార్, శ్రీనివాసరావు, శ్రీకాంత్ తెలిపారు. మే 4నుంచి 31 వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు ఈ తరగతులు జరుగనున్నాయని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈసీఐఎల్ క్రాస్ రోడ్స్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీ రోడ్డులో ఎస్‌బీఐ బ్యాంకు పక్కన ఉన్న అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌లో(డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లైబ్రరీ భవన్ )నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉచిత తరగతులకు విద్యార్థులు,యువత, ఉద్యోగులు, మహిళలు హాజరుకావచ్చని తెలిపారు. ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యాలను మెరుగు పర్చుకునేందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 78424 19367, 99517 54975, 98665 40816 నంబర్లలో సంప్రదించవచ్చునని తెలిపారు.

# ఇక కొత్త ఆయుధంతో విరుచుకు పడతాం

## – అమెరికాకు ఇరాన్ నేవీ కమాండర్ హెచ్చరిక

టెహ్రాన్:అమెరికా– ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకీ తీవ్రమవుతోన్నాయి. ఈ క్రమంలో ఇరాన్ నేవీ కమాండర్ రేర్ అడ్మిరల్ షారమ్ ఇరానీ కీలక వ్యాఖ్యలు చేశారు. శత్రు బలగాలపై త్వరలోనే కొత్త ఆయుధంతో విరుచుకుపడనున్నట్లు తెలిపారు. ఆ ఆయుధం అమెరికాను తీవ్రంగా భయపెడుతుందని హెచ్చరించారు. దిగ్బంధనాన్ని ఎత్తివేస్తేనే.. హర్మూజ్‌ను తెరుస్తామంటూ ఇరాన్ చేసిన ప్రతిపాదనలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ (అనినిజేట ఉసబీపూ) తిరస్కరించారు. ఈ క్రమంలో ఇరాన్ నుంచి తాజా హెచ్చరికలు వచ్చాయి. 'అతిత్వరలో శత్రు బలగాలపై కొత్త ఆయుధాన్ని ప్రయోగిస్తాం. అది వారిని తీవ్రంగా భయపెట్టనుంది. అది వారి పక్కనే ఉంది. దానితో వారికి గుండెపోటు కూడా రావొచ్చు' అని షారమ్ ఇరానీ పేర్కొన్నారు. అయితే, ఆ ఆయుధం ఏంటి అనే విషయాన్ని మాత్రం ఆయన స్పష్టంగా వెల్లడించలేదు. హర్మూజ్ ను దిగ్బంధించి.. ఇరాన్‌ను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసి, చర్చలకు తీసుకురావాలనే అమెరికా వ్యూహాన్ని ఆయన కొట్టిపారేశారు.

# పెట్టుబడుల హబ్‌గా ఎపి

## టైటాన్ డిఫెన్స్ గ్రూప్ ప్రతినిధుల ఆసక్తి – మంత్రి బిసి జనార్ధన్ రెడ్డితో ప్రతినిధుల భేటీ

**అమరావతి,తెలంగాణ దిశ :** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పూర్తిస్థాయిలో ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం తరపున పూర్తిస్థాయిలో సహాయ, సహకారాలు అందిస్తామని ఏపీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే అనేక సంస్థలు ముందుకు వచ్చాయని అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశానికే పెట్టుబడుల హబ్‌గా నిలుస్తోందని పేర్కొన్నారు. సుస్థిరమైన, నమ్మకమైన, బలమైన కూటమి పాలనపై విశ్వాసంతోనే రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. శుక్రవారం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో టైటాన్ డిఫెన్స్ గ్రూప్ ప్రతినిధులు సమావేశం అయ్యారు.



సచివాలయంలోని ఆర్అండ్‌బీ,ఐఅండ్ ఐ శాఖ కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకం గా టైటాన్ డిఫెన్స్ సిస్టమ్స్ లిమిటెడ్ గ్రూప్ చైర్మన్, సీఈఓ కె. గిరిక మార్, సంస్థ ప్రతినిధులు కలిశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న టైటాన్ కంపెనీ నిర్వాహకులు ఆసక్తి చూపించారు. ప్రస్తుతం ఏపీలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని టైటాన్ సంస్థ ప్రతినిధులకు మంత్రి వివరించారు. కర్నూలు ఎయిర్ పోర్టులో ఎమ్మార్వో, సిమ్యులేషన్ సెంటర్ల ఏర్పాటుకు ఈ సంస్థ ఆసక్తి చూపుతోంది. అలాగే, నంద్యాల జిల్లాలో డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ స్థాపనకు సంస్థ ప్రతినిధులు ఉత్సాహం చూపించారు. తమ సంస్థకు ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్, మైనింగ్, ట్రేడింగ్ వంటి బహుళ రంగాల్లో ఉన్న అనుభవాన్ని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఉత్పత్తి శ్రేణితో పాటు శిక్షణ,పరీక్ష, ధ్రువీకరణ, ఉన్నతీకరణ, ఆధునికీకరణ, నిర్వహణకు కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో తమకు అనుభవం ఉందని టైటాన్ గ్రూప్ నిర్వాహకులు తెలిపారు.

# మైక్రో ఫైనాన్స్ స్కామ్ కేసు

- మంగ్లీ సోదరుడి అకౌంట్‌కు డబ్బులు
- నిందితుడు రమావత్ మధు ట్రాన్స్‌ఫర్
- బ్యాంకర్లను వివరాలు కోరిన పోలీసులు



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తోన్న మైక్రో ఫైనాన్స్ స్కామ్ కేసు కీలక మలుపు తిరిగింది. సింగర్ మంగ్లీ సోదరుడు శివ చౌహాన్ అకౌంట్‌కు నిందితుడు రమావత్ మధు నగదు పంపినట్లు పోలీసులు గుర్తించారు. కేసు విచారణలో భాగంగా రమావత్ మధు అకౌంట్‌ను పరిశీలించగా.. మంగ్లీ సోదరుడు శివ చౌహాన్ అకౌంట్‌కు డబ్బులు పంపినట్లు తేలింది. మూడుసార్లు నగదు ట్రాన్స్‌ఫర్ అయినట్లు పోలీసులు గుర్తించారు. డబ్బులు పడిన రోజే ఖాతా నుంచి విత్ డ్రా చేసినట్లునిర్ధారించారు. అయితే, ఎంత మేర నగదు ట్రాన్స్‌ఫర్ అయ్యిందో అధికారులు ఇంకా వెల్లడించలేదు.

మరోవైపు రమావత్ మధు అకౌంట్‌ను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం(ఈవోడబ్ల్యు) సీజ్ చేసింది. రమావత్ మధు, హిమకాంత్‌రెడ్డి, శివ చౌహాన్‌కు చెందిన అకౌంట్ల పూర్తి వివరాలను ఇవ్వాలని సంబంధిత బ్యాంకులకు పోలీసులు లేఖ రాశారు.

మరోవైపు నిందితులతో తమకు ఎలాంటి సంబంధం లేదని, ఈ కేసులో తమ పేర్లను అనవసరంగా లాగుతున్నారని మంగ్లీ, ఆమె సోదరుడు శివ చౌహాన్ ఆరోపిస్తున్నారు. కాగా, నిందితుడు రమావత్ మధు.. అధిక వడ్డీ పేరుతో వేల మంది నుంచి వందల కోట్ల రూపాయలు వసూలు చేశాడని ఆరోపణలు ఉన్నాయి. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు.

# ఇరాన్ అణు ఒప్పందానికి రావాల్సిందే

## అప్పటి వరకు శాంతి ఒప్పందం కుదరదు

## మరోమారు హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్



వాషింగ్టన్: దాదాపు రెండు నెలలుగా కొనసాగుతున్న ఘర్షణను ముగించాలనే ఇరాన్ ప్రతిపాదనను అంగీకరించాలంటే తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. అప్పటివరకు ఇరాన్‌పై అమెరికా నౌకా దిగ్బంధనం కొనసాగు తుందని హెచ్చరించారు బుధవారం ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్.. ఇరాన్ యుద్ధం గురించి మాట్లాడారు. 'బాంబు దాడి కంటే దిగ్బంధనమే ఎక్కువ ప్రభావవంతంగా ఉంది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండబోతోంది. వారు రాజీ పడాలనుకుంటున్నారు. నేను దిగ్బంధనాన్ని కొనసాగించడం వారికి ఇష్టం లేదు. ఎత్తివేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే వారు అణ్వాయుధాన్ని కలిగి ఉండడానికి వీల్లేదు' అని ట్రంప్ స్పష్టం చేశారు. కాగా, శాంతి ఒప్పందానికి అంగీకరించేలా ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను సృష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా–ఇరాన్ మధ్య ప్రస్తుతానికి శాంతి చర్చలు జరగడం లేదు. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను మరోసారి తీవ్రంగా బెదిరించారు. నిలిచిపోయిన అణు కార్యక్రమం చర్చలపై ఇరాన్ త్వరగా తేల్చాలని, తెలివిగా వ్యవహరించాలని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో తుపాకితో ఉన్న ఫొటోను పోస్టు చేశారు. దీంతో ఇది నెట్టింట వైరల్ అయింది. యుద్ధం ముగిసిన తరువాతే అణు కార్యక్రమంపై చర్చలని ఇరాన్ తేల్చి చెప్పిన నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ట్రంప్ తన పోస్ట్‌లో, 'ఇరాన్ తమ పనిని సరిగ్గా చేయ లేకపోతోంది. వారికి అణురహిత ఒప్పందంపై ఎలా సంతకం చేయాలో తెలియదు. వారు త్వరగా తెలివిగా వ్యవహరించాలి!' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో పాటు, ట్రంప్ తన ఎఐ రూపొందించిన చిత్రాన్ని కూడా పంచుకున్నారు, అందులో ఆయన అసాల్ట్ రైఫిల్‌ను పట్టుకొని ఉండగా, వెనుక పర్వత ప్రాంతంలో బాంబులు పేలుతున్నాయి. ఆ చిత్రంపై 'నో మోర్ మిస్టర్ నైస్ గై– (ఇకపై మంచివాడిగా ఉండను!) అని బ్యానర్ ఉంది. అమెరికా–ఇరాన్ మధ్య ఉన్న సున్నితమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగు తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ బెదిరింపులకు దిగడం గమనార్హం. ఇరాన్ ఓడ రేవులను దిగ్బంధి ంచాలని ట్రంప్ ఆదేశించారని వాల్ స్ట్రీట్ జర్నల్ బుధవారం నివేదించింది. ఈ కథనం ప్రకారం ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఒత్తిడి తెచ్చేందుకు ఆ దేశ ఓడరేవులను సుదీర్ఘకాలం పాటు దిగ్బం ధించడానికి సిద్ధం కావాలని ట్రంప్ జాతీయ భద్రతా అధికారులను ఆదేశించారు. ఇరాన్ చిత్తశుద్ధితో చర్చలు జరపడం లేదని ట్రంప్ భావిస్తున్నారు. ఇరాన్ తన యురేనియం శుద్ధిని 20 ఏళ్ల పాటు నిలిపివేసేలా, ఆ తర్వాత కఠినమైన ఆంక్షలను అంగీకరించేలా బలవంతం చేయాలని ఆయన ఆశిస్తున్నారని ఆ కథనం తెలిపింది. అమెరికా తమ దేశ నౌకలను స్వాధీనం చేసుకోవడాన్ని ఇరాన్ సముద్రపు దొంగతనంగా అభివ ర్ణించింది. ఈ వివాదంపై ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్‌కు, భద్రతా మండలికి ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరవాని అధికారికం గా ఫిర్యాదు చేశారు. అమెరికా చర్యలు అంతర్జాతీయ వాణిజ్యంలో చట్టవిరుద్ధమైనవని ఆయన పేర్కొన్నారు.

# కార్మికుల పట్ల కనీస సానుభూతి లేని మోడీ

## హక్కులపై దాడి చేస్తున్నకేంద్ర ప్రభుత్వం

## కార్మిక చట్టాలను కాలరాస్తున్న బిజెపి

## సిపిఐ జనగామ జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి

**జనగామ,తెలంగాణ దిశ :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలే మిన్నగా భావిస్తున్నదని సిపిఐ జనగామ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రాజిరెడ్డి అన్నారు. కార్మికుల పట్లబిజెపికి కనీస సానుభూతి కూడా లేకుండా పోయిందన్నారు. కోట్లాది మంది కార్మికుల వేతనాలపై, ఉపాధిపై, హక్కులపై దాడి చేస్తున్నది. లేబర్‌కోడ్ల ద్వారా జాతీయ కనీస వేతనం పేరిట రోజుకు రూ.178 కన్నా తక్కువ వేతనాలు ఇవ్వకూడదం టున్నది. ఇంతకంటే ఎక్కువ వేతనాలను ఏ యాజమాన్యం ఆచరణలో చెల్లించదు. 300 లోపు కార్మికులు పని చేసే సంస్థలను యాజమాన్యాల దయాదాక్షిణ్యాలకు వదిలేసింది. ఈ 300 కార్మికుల సంఖ్యను తమ ఇష్టానుసారం పెంచుకునే హక్కును రాష్ట్రాలకు కట్టబెట్టింది. రాష్ట్రాల్లో ఉన్న వివిధ సంక్షేమ బోర్డులను నిర్వీర్యం చేసి గుత్తాధిపత్యాన్ని కేంద్రం తన గుప్పెట్లోకి తీసుకున్నదని ఆరోపించారు. ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లారుమెం ట్ పేరుతో రెగ్యులర్ ఉద్యోగాలకు తిలోదకాలిచ్చే విధానాలను అమలు చేస్తున్నది. ఈ పేరిట అతి తక్కువ వేతనాలతో కార్మికులను దోపిడీ చేయడానికి కార్పొరేట్ యాజమాన్యాలకు బిజెపి ప్రభుత్వం మార్గం సుగమం చేస్తున్నదని మండిపడ్డారు వీటికి వ్యతిరేకంగా రాబోయే కాలంలో ఐక్య పోరాటాలు పెంచాల్సి ఉందన్నారు. సంఘటిత రంగ కార్మికులు సంక్షేమ పథకాలు, సమగ్ర చట్టం చేయాలని,ప్రభుత్వ పథ కాల్లోని అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, నేషనల్ హెల్త్ మిషన్, సమగ్రశిక్ష, వెలుగు, ఉపాధి హామీ, 108, 104, ఆయుష్, తల్లి–బిడ్డ ఎక్స్‌ప్రెస్ వంటి వివిధ పథకాల్లోని వారిని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ చేశారు. ఈ పథకాల్లోని ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు హెచ్.ఆర్ పాలసీ అమలు చేయాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల చేత రాష్ట్ర ప్రభుత్వం ఏళ్ల తరబడి పని చేయించుకోవడం శ్రమ దోపిడీ అని, అందర్నీ రెగ్యులర్ చేయాలని అన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని అన్నారు. కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనం చెల్లించాలని అన్నారు. శ్రామిక మహిళల హక్కులు కాపాడాలని, మహిళలకు నెలసరి సెలవులు ఇవ్వాలని, పరిశ్రమల్లో ప్రమాదాలు నివారించి భద్రతా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# నిరంతరం కార్మిక దోపిడీ జరుగుతున్నా పాలకుల్లో చలనం లేదు

## పోరాటాలతోనే కార్మిక హక్కులకు రక్షణ

## కార్పొరేట్ సంతుష్టీకరణలో పాలకులు

## అనేక ఆందోళనతో అడ్డుకుంటూనే ఉన్నాం

## సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వి నాగేశ్వరరావు

**విజయవాడ,తెలంగాణ దిశ :** ప్రభుత్వాలు కార్మికుల హక్కులపైనే కాక జీవితాలపైన, ప్రజాస్వామ్య హక్కులపైన, రాజ్యాంగ హక్కులపై దాడి చేస్తున్నాయి. ఈ హక్కులను కాపాడుకోవడానికి యావత్ కార్మికవర్గం పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. లేబర్‌కోడ్లను రద్దు చేయాలని, కార్మిక హక్కులు అమలు కావాలని అన్నారు. నిరంతరం కార్మిక దోపిడీ జరుగుతున్నా పాలకుల్లో చలనం లేదన్నారు. ఏటేటా మేడేలు జరుపుకోవడం తప్ప కార్మికుల పక్షాన నిర్ణయాలు తీసుకోవడం లేదని ఆయన ఆవేదన చెందారు. వి శాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకై మానవ హారాలు, పాదయాత్రలు, మహాప్రదర్శనలు నిర్వహించారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐదు సంవత్సరాలుగా రాజీ లేని పోరాటాలు సాగుతున్నాయి. వీటి ఫలితంగా నేటి వరకూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై ముందుకు సాగలేకపోయిందన్నారు. అయితే దానిని అభివృద్ధి చేసి, దానికి గనులు కేటాయించి, మరింత పటిష్టంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం లేదన్నారు. తిరుపతి టిటిడి ఫారెస్టు కార్మికులు 38 నెలల పాటు ఆందోళనలు కొనసాగించారు. అనేక ఒత్తిళ్లు చేసినా కార్మికులు పోరాటాన్ని ఆపలేదన్నారు. విజయనగరం మిమ్స్ మెడికల్ కాలేజీ కార్మికులు 80 రోజుల పాటు పోరాటాలు చేశారు. 32 మందిపై అక్రమ కేసులు బనాయించారు. ఇద్దరు సిఐటియు నాయకులతో సహా 19 మంది కార్మికులను విశాఖ సెంట్రల్ జైలుకు 14 రోజులు రిమాండ్‌కు పంపారు. అయినా ఈ నిర్బంధాన్ని ఎదిరించి కార్మికులు పోరాటాన్ని కొనసాగించారు. నెల్లూరు మున్సిపాల్టీలో వర్క్ ఔట్‌సోర్సింగ్ విధానాన్ని అనుసరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలవడానికి వ్యతిరేకంగా కార్మికులు 14 రోజుల పాటు సమరశీలంగా సమ్మె నిర్వహించారు. పోలీసు నిర్బంధాన్ని ఎదుర్కొని సమ్మెను జయప్రదంగా నిర్వహించారు. దీంతో ప్రభుత్వం టెండర్లను ఉపసంహరించుకోవడమే కాక, కార్మికులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయక తప్పలేదు. విశాఖ డెయిరీ కార్మికుల పోరాటం, సినర్జీస్ కార్మికుల సమ్మె, బ్రాండిక్స్ కార్మికుల మూడు రోజుల సమ్మె, రాజమండ్రి ఆంధ్రా పేపర్‌మిల్లు కార్మికులు 2,500 మంది 34 రోజుల సమ్మె, ఎన్‌టిఆర్ జిల్లా ముఠా కార్మికుల సమ్మెలు ఈ కాలంలో జరిగాయి. కార్మికులు పోరాటాలతో కొన్ని విజయాలు సాధించుకోగలిగారు. నెల్లూరులో జెన్కోను అదానీకి కట్టబెట్టే ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ 396 రోజుల ఆందోళనను కార్మికులందరూ కలిసి నిర్వహించారు. కార్మికులు, ఇంజినీర్లు కలిసి సిఐటియు చొరవతో జెఎసి గా ఏర్పడి పోరాడారు. ప్రజల మద్దతు పొందారు. ప్రైవేటీకరణ ప్రతిపాదనను వెనక్కి నెట్టారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీలు 42 రోజుల పాటు ఎస్మాను సైతం ధిక్కరించి, నిర్బంధాన్ని ఎదురించి సమరశీలంగా సమ్మె నిర్వహించారు. గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్, రిటైర్మెంట్ వయసు పెంపు, హెల్పర్ల ప్రమోషన్‌కు వయోపరిమితి పెంపు, మినీ అంగన్‌వాడీ సెంటర్లు మెయిన్ సెంటర్లుగా మార్పు, సమ్మె కాలపు వేతనాలు తదితర జీఓలను సాధించుకున్నారు. మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు 16 రోజుల సమ్మెను సమరశీలంగా నిర్వహించారు. వేతన పెంపు, ఇతర సమస్యలు పరిష్కరించుకున్నారు. సమగ్రశిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 22 రోజులు సమ్మె నిర్వహించారు. దాదాపు 8 వేల మంది ఉద్యోగులు 23 శాతం వేతన పెంపు, సమ్మె కాలపు వేతనాలు సాధించుకున్నారు. ఆశా కార్మికులు సమరశీలంగా అనేక పోరాటాలు నిర్వహించి గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్లు, ప్రసూతి సెలవులు, పదవీ విరమణ వయసు పెంపులను సాధించుకున్నారు. మధ్యాహ్న భోజనం, భవన నిర్మాణం, ట్రాన్స్‌పోర్ట్ తదితర రంగాల్లోనూ పోరాటాలను నిర్వహించారు. రాజీ లేకుండా సమరశీలంగా ఫలితం వచ్చేదాకా పోరాడ్డం ద్వారా కార్మికవర్గం విజయాలు సాధించగలదని, ప్రభుత్వ విధానాలను వెనక్కి కొట్టగలదని తేటతెల్లమైందని నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ పోరాటాల వలన ఆయా కార్మికుల్లో పోరాట స్ఫూర్తిని పెంచాయి. రాష్ట్రంలో, కేంద్రంలో ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను భవిష్యత్తులో ఐక్య పోరాటాల ద్వారానే తిప్పి కొట్టగలం అన్నారు.

# సంపాదకీయం

## శ్రమదోపిడీని ప్రోత్సహిస్తున్న పాలకులు..?

శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది ఏదీ లేదని మహాకవి శ్రీశ్రీ అన్నారు. కార్మిక లోకాన్ని తట్టి లేపిన విప్లవకారుడు శ్రీశ్రీ. అయితే దేశంలో ఐటి విప్లవం వచ్చిన తరవాత పాలకులు కార్మికులను పట్టించుకోవడం మానేశారు. నేటికీ వారి బతుకులు ఛిద్రం అవుతున్నా కనీసం పలకరింపులు, సానుభూతి వచనాలు లేవు. ఇప్పుడు కార్మికులంటే కేవలం కర్మాగారాల్లో పనిచేస్తున్నవారే కాదు. రోడ్డుమీద పడి పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ కార్మికులే. వారికి ముఖ్యంగా ఆరోగ్య, ఆర్థిక భద్రత లేదు. ఆకాశ హర్మ్యాలను కడుతున్నా.. కుటుంబానికి దూరంగా ఊడిగం చేస్తున్నా కూలీ తప్ప పెద్దగా ప్రయోజనాలు కలగడం లేదు. వీరందరికీ ప్రధానంగా ఆరోగ్య వసతి, పెన్షన్ పథకాలు కలగాలి. పనిచేసే ప్రతి ఒక్కరినీ కార్మికులుగా చూడాలి. వారికి విద్య,ఆరోగ్య, పెన్షన్ భద్రత వంటి కనీస సౌకర్యాలు కలగాలి. అలాగే అసంఘటిత కార్మికులను ఆదుకునే ప్రయత్నాలు చేయాలి. పాలకులంతా ఎసి కార్లలో, విమానాల్లో తిరుగుతూ.. ఎసి బంగలాల్లో నివస్తున్నారు. వీరికి సామాన్యుల కష్టాలు తెలియడం లేదు. ప్రజలు కట్టిన పన్నులతో జల్సాలు చేస్తున్నారు. సమాజ గతిని, పురోగతిని శాసించేది, నిర్దేశించేది శ్రామిక వర్గమే. ఆ శ్రమే వెట్టిచాకిరికి గురవుతోంది. శ్రామికుడు దోపిడీకి గురవుఉతన్నాడు. పరిస్థితులు ఇలాగే ఉంటే.. కష్టించి పని చేసే చేతులు పిడికిళ్లు బిగిస్తాయని గుర్తించాలి. ఉద్యమాలు పుట్టుకొస్తాయి. కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేం. కానీ 1886లో షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మే డే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు. ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటుచేసుకున్నాయి. షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలన్న ఒప్పందం కూడా కుదిరింది. భారతదేశంలో చాలా ఆలస్యంగా కార్మిక దినోత్సవాన్ని జరుపుకున్నాము. 1923 మే 1వ తేదీన మద్రాసులో లేబర్ కిసాన్ పార్టీ ఆధ్వర్యంలో తొలిసారి ఈ వేడుకలను జరుపుకున్నారు. రెండో ప్రపంచ యుద్ధం తరవాత ఐరోపా దేశాల్లో మే 1వ తేదీని సెలవు దినంగా పాటించడం మొదలు పెట్టారు. అనంతరం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజునే అమల్లోకి వచ్చాయి. కార్మిక దినోత్సవం సందర్భంగా చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించి అనేక సంక్షేమ పథకాలు పుట్టుకొచ్చాయి. అలాగే సంక్షేమ పథకాల అమలుకు, నిరసన ప్రదర్శనలకు మే 1వ తేదీ వేదికగా మారింది. ముఖ్యంగా మేడే రోజున కార్మికులు వారి హక్కులను గుర్తు చేసుకోవడం, సమాజానికి వారు చేసిన సేవలకు గాను తగిన గుర్తింపు ఇచ్చి వారిని సన్మానించడం చేస్తున్నాం. 1916లో తొలిసారిగా రోజుకు 8 పని గంటలు మాత్రమే అన్న డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. మనదేశంలో ఇతర దేశాల కంటే ముందే కలకత్తాలో కార్మికుల పనిగంటల కోసం హౌరా రైల్వే స్టేషన్లో 1862లోనే సమ్మె చేశారు. 1923లో తొలిసారిగా భారత్ దేశంలో మే డే ను పాటించారు. ఆ తర్వాత 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడడంతో అప్పటి నుంచి కార్మికవర్గాల్లో చైతన్యం మొదలైంది. దీంతో మే డే పాటిస్తున్నారు. కానీ అసంఘటిత కార్మిక వర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. మనదేశంలో అసంఘటిత రంగం పూర్తిగా నిరాదరణకు గురవుతోంది. నిర్మాణ, వ్యవసాయ, గిర కార్మిక రంగాలు పూర్తిగా వెలివేయ వడ్డాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 80కి పైగా దేశాల్లో కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటారు. సామాజిక న్యాయం, అందరికీ గౌరవప్రదమైన పనిని ప్రోత్సహించడానికి పాలకులు ముందుకు రావాలి. ముఖ్యంగా, ఐ.టి.రంగంలో ఎంతోమంది ఆడపిల్లలు, యువకులు పనిచేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం వుంటే అక్కడ కంపెనీలు పెడుతున్నారు. అమెరికాలో వున్న కంపెనీలు అక్కడ ప్రజాచైతన్యం ఉన్నది కాబట్టి కార్మిక చట్టాలు అమలుకానటువంటి ఇండియాలో కంపెనీలు పెడుతూ వాళ్ళచే 10,12 గంటలు పనిచేయి స్తున్నారు. ఐటి రంగంలో పనిచేస్తున్న విద్యావంతులైన యువత శ్రమ దోపిడీకి బలవుతున్నది. రాత్రుళ్లు ఆడపిల్లలను భద్రతలేకుండా ఇళ్ళకు పంపించడం మూలంగా నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నది. పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు శ్రమదోపిడీ, ఎక్కువ పనిచేయించుకోవడం సర్వసాధారణం. కార్మిక చట్టాలను ఐ.టి. రంగంలో కూడా అమలుకై పోరాటం ఇప్పుడు అత్యంత అవసరం. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు బహుళజాతి కంపెనీలకు హామీలిస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అసంఘటితరంగంలో అయితే సరేసరి. ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్‌లోను కార్మిక చట్టాల నియమాలు అమలు కావడం లేదు. అందుకే అనేక సంస్థల్లో రెగ్యులర్ ఉద్యోగుల కన్నా కాంట్రాక్టు ఉద్యోగులే అధికమైనారు. అంతేకాకుండా ప్రభుత్వరంగంలో పనిచేసే ఉద్యోగుల సంఖ్య కూడా క్రమంగా తగ్గిపోయింది. నిరుద్యోగాన్ని, బలహీనతలను ఆసరా చేసుకొని వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. ఇది విద్యా, వైద్య రంగాల్లో ప్రయివేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తక్కువవుతుంది కాబట్టి శ్రమదోపిడీ కూడా పెరుగుతుంది. వెనుకటికి స్కూళ్ళు 10 నుండి 14గంటల వరకు పనిచేసేవి. పిల్లవాణ్ణి ఆరు గంటల కంటే ఎక్కువ చదివించకూడదని విద్యావేత్తలు, పరిశోధకులు చెబుతున్నా, సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పేర పాఠశాలలు సర్వసాధారణమైపోయాయి. అందుకే ప్రైవేట్ టీచర్స్ నోరు మెదపకుండా 12 గంటలు పనిచేయాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రపంచీకరణ వలన వంద సంవత్సరాల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా ఈనాడు అమలుకు నోచుకోవడంలేదు. ఎనిమిది గంటల పనికోసం చేసిన పోరాటం పెట్టుబడిదారీ వర్గం పతనానికి ఆరంభమవుతుందనుకున్నాం. కానీ మళ్ళీ మార్కెట్ శక్తులు పాత పరిస్థితులకు ప్రాణప్రతిష్ఠ చేస్తున్నాయి. ఆనాటి కార్మికవర్గ చైతన్యం మరోసారి వెల్లివిరుస్తుందని, ఈ మే డే నాడు కొత్త స్ఫూర్తిని రగిలిస్తుందని ఆశిద్దాం. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు, మొదలైనవి శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మికవర్గం ఆ శక్తులను ప్రతిఘటించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడాలి. ప్రపంచ శాంతిని అసలు ఈ భూగోళాన్నే కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాల్సిన చారిత్రక సందర్భం కూడా ఇదే.

# కొరకరానికి కొయ్యగా వెనెజులా..!

మెక్సికో వంటి అనేక దేశాల్లో మాదకద్రవ్యాల ముఠాలు ఎలా చెలరేగుతున్నాయో అందరికీ తెలుసు, 'మెక్సికోలో నిజమైన పాలకులు అవే' అని స్వయంగా ట్రంప్ తాజాగా చెప్పాడు. పక్కనే సరిహద్దు నుంచి పెంటానిల్ అనే డ్రగ్ సరఫరా అవుతున్నదని కూడా గతంలో చెప్పాడు.మరి దానిమీద ఎందుకు దాడి చేయలేదన్న ప్రశ్నకు సమాధానం ఉండదు. అసలు కారణమేమిటంటే గత పాతికేండ్లుగా వెనెజులా కొరకరాని కొయ్యగా తయారైంది. క్యూబా చమురు అవసరాలు తీరుస్తున్నది, పెద్ద మొత్తంలో చైనాకు సరఫరా చేస్తున్నది, ఒక్క వీటికే కాదు, ఎవరు వస్తే వారికి విక్రయిస్తున్నది. మనదేశం 2024లో 140 కోట్ల డాలర్ల మేర చమురు దిగుమతి చేసుకుంది. ట్రంప్ బెదిరించటంతో 2025లో 81 శాతం తగ్గించింది.

తెగించినవాడికి తెడ్డె లింగం అన్నట్లుగా ట్రంప్ ఎలాంటి శషభిషలు లేకుండా తన నిజస్వరూపాన్ని బయటపెట్టాడు. కట్టుకథలు చెప్పినా నమ్మేస్థితిలో ప్రపంచం లేదు, శాసించేదిగా అమెరికా లేదు. ఇప్పటికీ బలమైన శక్తిగా ఉన్నప్పటికీ అదుపు చేసే శక్తి దానికి లేదు. ఇంకా ఆలస్యం చేస్తే ఉన్న పట్టు కూడా జారిపోయేట్లు ఉన్నదని భావించి అమెరికా తెగింపునకు దిగింది. భద్రతా మండలిలో ఒక శాశ్వత రాజ్యంగా ఉండి మరో సర్వసత్తాక దేశ అధ్యక్షుడిని కిడ్నాప్ చేసిందంటే ఐరాస ఉండీ లేనట్లే. తాను భాగస్వామిగా ఉండి నెలకొల్పిన అనేక సంస్థలు అనివార్యమై తనకే అడ్డు పడుతుండటంతో క్రమంగా అమెరికా నాశనం చేస్తున్నది. వెనెజులాను ఆక్రమించటం దాని బలహీనతకు చిహ్నం. రష్యాను శాసించలేదని ఉక్రెయిన్ సంక్షోభం వెల్లడించింది. చైనా మిలిటరీ రీత్యా కూడా బలపడుతున్నది.ఈ రెండూ కలిసి వాషింగ్టన్‌ను సవాలు చేస్తున్నాయి.

### మౌనం దాల్చిన 'విశ్వగురు'

అమెరికా ఎత్తుగడల గురించి రకరకాల అభిప్రాయాలు వెలువడుతున్నాయి. మదురోను పట్టుకోవటం కాదని, అసలు లక్ష్యం చైనా అన్నది వాటిలో ఒకటి. చైనాను దెబ్బతీసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, చిప్స్ అందకుండా ఇప్పటికే ఒక వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ప్రపంచంలో చమురు దిగుమతి చేసుకొనే దేశాల్లో చైనా అగ్రస్థానంలో ఉంది. వెనెజులా ఒక ప్రధాన సరఫరాదారు, అక్కడ చైనా పెట్టుబడులు కూడా ఉన్నాయి. అక్కడి చమురును స్వాధీనం చేసుకుంటే చైనాకు సరఫరా నిలిపివేయవచ్చు.మరో ప్రధాన సరఫరాదారు ఇరాన్ మీద కూడా మిలిటరీ చర్య ద్వారా దాన్ని ఆక్రమించుకొనేందుకు అమెరికా చూస్తున్నది. ఇదే సమయంలో మరో ప్రధాన వనరుగా ఉన్న రష్యాను కూడా చైనా నుంచి దూరం చేయాలనే ఎత్తుగడ ఉంది. దానిలో భాగంగానే ఉక్రెయిన్‌లో కోరిన ప్రాంతాలను అప్పగించేందుకు కూడా సిద్ధపడుతున్నట్లు ట్రంప్ తీరుతెన్నులు ఉన్నాయి.అయితే అది జరగాలంటే అనేక చిక్కుముడులు ఉన్నాయి. అమెరికా చెలగాటం తమకు ప్రాణగండంగా ఐరోపా భావిస్తే ప్రపంచ రాజకీయాలే మరోమలుపు తిరుగుతాయి. మొత్తమ్మీద చెప్పాలంటే చైనాకు చమురు దొరకకుండా చేయాలనే ఎత్తుగడలో అమెరికా ఉంది. ప్రపంచ ప్రజాస్వామ్యానికి మాతృమూర్తి వంటిది భారత్ అని చెబుతున్న మన 'విశ్వగురు' నరేంద్రమోడీ మధురో అరెస్టును ఖండించకుండా మౌనముద్ర దాల్చారు. తాను భారత్ పట్ల సంతోషంగా లేనని ఇటీవల ట్రంప్ ప్రకటించాడు. అతగాడిని "సంతుష్టీకరిం చేందుకే" మౌన దౌత్యమా! మొత్తానికి ప్రధానిని అమెరికా ఇరకాటంలో పెట్టింది. చమురుకోసమే అన్నది అందరికీ అర్థమైన అంశం.ఇప్పటికే ఆపరేషన్ సింధూర్‌ను తానే ఆపివేయించానని పదేపదే చెప్పిన ట్రంప్ వాణిజ్య ఒప్పందం గురించి ఇంకా పట్టుబడుతూనే ఉన్నాడు. ఒక వైపు పాకిస్తాన్ మరో వైపు నుంచి బంగ్లాదేశ్‌ను మన మీదకు ఉసిగొల్పుతున్నాడు.

### అమెరికా దురాగతాలు

అమెరికా ఒక దేశాధ్యక్షుడిని పదవినుంచి కూల్చివేయటం నికోలస్ మదురోతోనే ప్రారంభం కాలేదు. పనామాలో స్వయంగా మిలిటరీ



నియంత మాన్యుయల్ నోరిగాను గద్దెనెక్కించింది అమెరికా. సంబంధాలు చెడిన తర్వాత మాదకద్రవ్యాల నిరోధం పేరుతో అదే ఆ మూడు వందల విమానాలు, 27వేల మంది సైనికులతో పనామా మీద దాడి చేసి అతగాడిని పట్టుకుని అమెరికాలో విచారించి నలభైయేండ్ల జైలు శిక్ష వేసింది. మానవాళికి ముప్పు తెచ్చే ఆయుధాలను గుట్టలుగా నిల్వచేశాడంటూ ఇరాక్ మీద దాడిచేసి అధ్యక్షుడు సద్దామ్ హుస్సేన్‌ను పట్టుకొని తర్వాత ఉరితీసి చంపింది.హైతీ అధ్యక్షుడు జీన్ బెర్ట్రాండ్ అరిస్టైడ్‌ను కిడ్నాప్ చేసి పదవి నుంచి తొలగించింది. హెండూరాస్ అధ్యక్షుడు జువాన్ ఆర్లాండో హెర్నాండెస్‌ను అరెస్టు చేసి అమెరికా కోర్టులో మాదక ద్రవ్యాల కేసులో 45ఏండ్ల శిక్షవేసింది. ట్రంప్ అతగాడిని క్షమించి జైలునుంచి ఇటీవలనే విడుదల చేశాడు. ఇరాన్‌లో అమెరికా, ఇతర ఐరోపా దేశాల చమురు కంపెనీలను జాతీ యం చేసినందుకు ప్రధాని మహమ్మద్ మొసాదిక్‌ను తొలగించి నియంతషాను గద్దెనెక్కించింది. గౌతమాలాలో కమ్యూనిజాన్ని వ్యతిరేకించే పేరుతో జాకబ్ ఆర్బెంజ్‌ను తొలగించింది. అతనికీ కమ్యూనిజానికి సంబంధం లేదు. పశ్చిమదేశాలను వ్యతిరేకించే వామపక్ష అనుకూలుడైన అధ్యక్షుడు అబ్దుల్ కరీం ఖాశింను ఇరాక్‌లో హత్య చేయించింది. దక్షిణ వియత్నాంలో తామే గద్దె నెక్కించిన నియంత నగో దిన్ డైమ్ కమ్యూనిస్టులను అణచటంలో విఫలమయ్యాడని మిలిటరీ తిరుగుబాటులో తొలగించింది. కమ్యూనిస్టుల మీద నెపాన్ని నెట్టింది.గ్రెనడాలో హడ్సన్ ఆస్టిన్‌ను తొలగించింది. లిబియాలో గడాఫీని కూలదోయించి హత్య చేయించింది. ఈ దురాగతాలన్నీ అమెరికా అధిపత్యం కోసమేనన్నది చరిత్ర చెబుతున్న సత్యం. వీటిని నిలువరించాలంటే ప్రజా ఉద్యమాలే శరణ్యం.

### ఆధిపత్యం కోసమే అమెరికా దురాగతాలు!

లాటిన్ అమెరికాలోని వెనెజులా రాజధాని కారకాస్‌పై జనవరి మూడవ తేదీన దాడిచేసిన అమెరికా, నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి తీసుకుపోయిన విషయం తెలిసిందే. నార్కో టెర్రరిస్టుగా అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టగా తాను ఎలాంటి నేరం చేయలేదని కోర్టులో మదురో చెప్పాడు. తదుపరి పరిణామాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా తామే వెనెజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటిం చాడు. ఏ న్యాయశాస్త్రంలోనూ ఒక దేశాన్ని నడిపించటం గురించి మనకు కనపడదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. తమకు సహకరించకపోతే మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను బెదిరించాడు. ఆర్థిక, రాజకీయ "సంస్కరణలు" చేపట్టాలని, అందుకు వెనెజులా పూర్తిగా సహకరిస్తుందంటూ విదేశాంగ మంత్రి మార్కో రూబియోను ట్రంప్ ఆదేశించాడు. ఒక పెద్ద బృందం అక్కడికి వెళ్లనుందని సలహాదారు స్టీఫెన్ మిలర్ చెప్పాడు. అమెరికా చర్యను ఐరాస ఖండించినా ఈ దురాగ తాలకు కళ్లెం వేసే పరిస్థితి లేదు. ఇదిలా ఉండగా, మదురో అరెస్టుపై ప్రపంచదేశాల్లో నిరసనలు జ్వాలలు చెలరేగాయి. అమెరికాలోనూ ప్రదర్శనలు సాగాయి. చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవహక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతి సూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించిన ఉదంతాలు కోకొల్లలు. అది సమర్థించని నియంతలు లేరు, మారణకాండ లేదు. తమదారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభం మాత్రమే అని మదురో అపహరణ తర్వాత ట్రంప్ చెప్పాడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని చూడాల్సి వస్తుందో, ప్రపంచానికి ఎలాంటి ముప్పురానుందో ! రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ హిట్లర్, యూదుల మారణకాండకు పాల్పడినా, అనేక దేశాలను ఆక్రమించుకోవటం ప్రారంభించినా "ప్రజాస్వామిక ముసుగు" వేసుకున్న దేశాలేవీ అడ్డుకోలేదు, వాడికి అమెరికా ఆయుధాలు కూడా అందించింది. సోవియట్ కమ్యూనిస్టుల మీదకు వెళ్లినపుడు సోషలిస్టు వ్యవస్థను అంతం చేస్తాడని కమ్యూనిస్టు వ్యతిరేకులందరూ ఆనందించారు. ఉక్కుమనిషి స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించి చుక్కలు చూపించిన తర్వాత హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరు?

### అంతర్యుద్ధాలకు ఆజ్యం

తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. అది అక్కడితోనే ఆగదు. రెండవ ప్రపంచ యుద్ధంతో భౌతిక వలసలు సాధ్యం కాదని గ్రహించిన సామ్రాజ్యవాదులు ప్రపంచీకరణ పేరుతో మార్కెట్‌లను స్వాధీనం చేసుకొనేందుకు చూశారు. అది కూడా సాధ్యం కాదని ఎనభైయేండ్ల అనుభవం తేల్చింది. అందుకు గాను అంతకు ముందునాటి ఆక్రమణలు మినహా మరో మార్గం లేదని, గతంలో తమ పెరటితోటగా పరిగణించిన లాటిన్ అమెరికాతోనే ప్రారంభం అని వెనెజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్ లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్య వాదంగా చరిత్రలో నమోదైంది. ప్రస్తుతం ప్రపంచంలో అస్థిరపరిస్థితి రోజురోజుకూ పెరుగుతు న్నట్లుగా ఉంది. ఉక్రెయిన్, పాలస్తీనా లోని గాజా, పశ్చిమగట్టు, కాంగో, సూడాన్‌లో దాడులు, అంతర్యుద్ధాలు, రష్యా, ఇరాన్, వెనెజు లాలపై ఆంక్షలు, ఐరాస ప్రసంగాల వేదికగా మారి చేష్టలుడిగి చూస్తున్నదిగా మారటం, సోవియట్‌తో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తర్వాత అమెరికా అనేక దేశాల మీద దాడులకు పూనుకోవటం, సిరియా, లిబియాల్లో జోక్యం, గాజాలో ఇజ్రాయిల్ మారణకాండకు మద్దతు, ఇరాన్‌పై దాడి, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లో పరాభవం. మొత్తమ్మీద ప్రపంచంలో విలువైన వనరులను చేజిక్కించు కొనేందుకు అడ్డగోలు చర్యలకు పాల్పడుతున్న అమెరికా తీరు ఇటీవలి కాలంలో మరింతగా ప్రపంచానికి తేటతెల్లమైంది. వెనెజులాలో జరిగిన దుర్మార్గానికి అమెరికా, ఐరోపా, ఇతర అమెరికా అనుకూల దేశాల్లోని మీడియా "ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలన నెలకొల్పే చర్య"గా వర్ణించి జనాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయి. అమెరికా చెప్పిన కట్టుకథలనే వల్లిస్తున్నాయి.ఒక పథకం ప్రకారం వెనెజులాలో తన తొత్తు మరియా కొరీనా మచాడోకు నోబెల్ బహుమతి ఇప్పించిన అమెరికా ఇప్పుడు ఆమెతో చిలుకపలుకులు పలికిస్తున్నది. వాటిని పట్టుకుని పశ్చిమదేశాల మీడియా వేదవాక్కులుగా చెబుతున్నది. వెనెజులా మాదక ద్రవ్యాల కేంద్రంగా ఉన్నట్లు చివరికి అమెరికా సంస్థలు కూడా చెప్పలేదు.డ్రగ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అడ్మినిస్ట్రేషన్ (డిఇఎ) తాజా నివేదికలో ఒక పేరాలో మాత్రమే పేర్కొన్నది. ఐరాస వందపేజీల నివేదికలో ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. ఐరోపా సమాఖ్య నివేదికలో కూడా అంతే. అయినా సరే పశ్చిమ దేశాల మీడియాకు అవేవీ పట్టలేదు. మదురో నియంత అంటూ రోతపాటలను పాడుతున్నాయి.

# అంతా రామపక్షమే...!



దేశం ప్రమాదంలో ఉంది. ప్రజాస్వామ్య వాదులంతా ఆందోళనలో ఉన్నారు. నేరమే అధికారమైనది. ప్రశ్న దేశద్రోహమైంది. శాంతి దోషమయింది, హితువు విషమైంది. ఏకచక్ర సంతలో బేర సారాలు తప్ప మానవ సంబంధాల్లేవు. దేశం, ద్వేషం, గతం పేరుతో విషం చిమ్ముతున్నారు. సకల భావజాలరంగాలపై బుల్డోజర్లు దూసుకొస్తున్నాయి. బహుళ అస్తిత్వాలకు భిన్న ఆహారపు అలవాట్లకు, ఆహార్యాలకు, భిన్న భాషా సంస్కృతులకు, విశ్వాసాలకు చోటులేకుండా పోతున్నది. వైవిధ్యంతో ప్రజలు జీవించటాన్ని సహించని ఒక వాతావరణం తీవ్రమైంది. సాంస్కృతిక ఆధిపత్యం రోజురోజుకూ పెరుగుతుది. ఈ సమయంలో తొలిసారిగా కేరళలోని కొచ్చిలో రాజేంద్ర మైదానంలో ఇండియన్ కల్చరల్ కాంగ్రెస్ (ఐసిసి) కేరళ ప్రభుత్వం, ఇతర సాంస్కృతిక సంస్థల సహకారంతో నిర్వహించింది. దేశ సాంస్కృతిక రంగ చరిత్రలో ఇంత పెద్దఎత్తున జాతీయ సాంస్కృతిక సమావేశాలు జరిగిందిలేదు. దీనికి కారణం, ముంచుకొస్తున్న ప్రమాద సూచికలే ఈ సమావేశం ఏర్పాటుకు దారితీసింది. ఏకత్వం అనే పెద్ద విపత్తు దేశం మెడ మీద కత్తిలా వేలాడుతున్నది. ఏకరాజ్య స్థిరీకరణ దిశగా అధికారం సాగుతున్నది. అడ్డెదురు లేకుండా అడ్డుగోడల్ని కడుతున్నారు. ఇక్కడ ప్రతిపక్షం లేదు, అంతా రామపక్షమే. ఇలాంటి కీలకమైన వాతావరణంలో ఈ మహాసభలు జరిగాయి. పెరుగుతున్న మతతత్వం అసహన వాతావరణాన్ని ఎదుర్కోవాలి. చెరిపేస్తున్న చరిత్ర గుండెలపై దూసుకొస్తున్న బుల్డోజర్లను నిలువరించాలి, ఇండియా ఏక్తా కాదు!బహుళ స్వరాల గుండెచప్పుడు, కులం, మతం, ప్రాంతం, భాష, జెండర్, వర్గం వంటి భేదాలు లేకుండా పౌరులందరూ సమానులేనని చాటిచెప్పాలి. గోడల్ని ఛేదించే బహుళ స్వరాలు, ప్రతిఘటన కళలు, ఒక ప్రత్యామ్నాయ వేదికలో కలయిక, మూడు రోజులు ఎనిమిది వేదికలపై జరిగాయి.

సుమారు మూడువందల మంది వాలంటీర్లు వేలాదిమంది సాంస్కృతిక ప్రదర్శకులు, అనేక సంస్థలు, కళాకారులు, సాహితీ ప్రముఖులు, విశాలత్వంగల సృజనకారులు ఒకచోట కలిసి సంభాషించుకోవడం, ఒక్కొక్క రాష్ట్రాల అనుభవాలు కలబోసు కోవడం, సమిష్టిగా ఒక నిర్ణయానికి వచ్చి కర్తవ్యాలను రూపొందించుకోవడంలో కార్యోన్ముఖుల్ని చేసింది. దేశవ్యాప్తంగా ప్రత్యామ్నాయ సాంస్కృతికోద్యమా లకు సానుకూల పాఠాలు నేర్పింది. ప్రత్యామ్నాయ కార్యక్రమాలతో నిరంతరం ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చింది. కేరళ ప్రత్యామ్నాయ సాంస్కృతిక ప్రత్యేకతను చాటింది. ప్రగతిశీల ఉద్యమాలకు పుట్టినిల్లు సమావేశ స్థలం కేరళ కావడం వలన ఆటంక శక్తులకు అడ్రస్ లేని చోటు, కనుకనే భద్రత నిచ్చింది. ఒకే సమయంలో పలు రకాల వేదికలలో 'చర్చాగోష్టు'లు, సాహిత్య సంభాషణలు, సంగీతం శాస్త్రీయం, నాటకాలు, వీధి నాటకాలు, సాంప్రదాయ నృత్యాలు, జానపద కళలు, లింగ మార్పిడి కళాకారులు, మరుగుజ్జుల కళా ప్రదర్శనలు, అంధులు, వికలాంగులు, ముస్లిం మైనారిటీల సాంస్కృతిక కళారూపాలు, పాలిస్తీనా కళాకారులు, గాజా సంఘటనపై ఫొటో ఎగ్జిబిషన్ ఎటుచూసినా ఒక సాంస్కృతిక తిరణాలను తలపింపజేసింది. గోడల్ని ఛేదించే ప్రత్యామ్నాయ కలాలు, గళాలు ఒకటై బహుళ స్వరాలు ఒక సమూహ సమానత్వ గానాన్ని వినిపించాయి. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఎర్నాకులంలోని రాజేంద్ర మైదానంలో మొదటి రోజు ఇండియన్ కల్చరల్ కాంగ్రెస్‌ను ప్రారంభించి, ప్రసంగించారు. మతోన్మాదం, ఫాసిజం, కుల వివక్ష,ఆర్థిక అణచివేతల నుంచి ప్రజలను సాంస్కృతికం గా విముక్తి చేయడమే. ఈనాటి మహాసభల కర్తవ్యమని అన్నారు. కవులు, కళాకారులు, వ్యక్తులు, శక్తులు సంస్థలను కలుపుకుని సమిష్టి ఉమ్మడి వేదికల ద్వారా సహ జీవన సంస్కృతిని, సౌభ్రాతృత్వ భావనను పెంపొందించడానికి ప్రజాస్వామ్య వాదులందరూ కలిసి పని చేయాలి. నూతన సంస్కృతిని పాదుకొలుపుతూ ప్రకృతిని నిరంతరం కాపాడుకో వాలి. ఇలాంటి కల్చరల్ సమావేశాల ద్వారా సమాజాన్ని మానవీయంగా మార్చుకునే సంసిద్ధతను పెంచాలి. కేరళ న్యాయశాఖ మంత్రి రాజీవ్ పాల్గొన్నారు. ప్రముఖ హిందీ కవి అదూర్ గోపాలకృష్ణ, ప్రముఖ కవి అశోక్ వాజపేయి, తెలుగు ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, ప్రముఖ కవి సచ్చిదానంద, జావేద్ అఖ్తర్, సిద్ధార్థ వరదరా జన్ కనుమొళి, సినీనటి రోహిణి, టి.ఎం కృష్ణ, శాంతా ధనుంజరు, రత్న పాఠక్, జివన్ దేవి పాల్గొన్నారు. ఒక సెమినార్ సెషన్స్‌లో 'ది వైర్'ఎడిటర్ సీమచిస్తి మాట్లాడారు. " కేరళలో నేను ఊపిరి పీల్చుకుంటున్నాను. ఢిల్లీలో ఉక్కపోత విషపూరిత గాలివీస్తుంది. ఢిల్లీలో అధికారంలో ఉన్నవారు రాజకీయాలు, సంస్కృతిని మీడియాను విషపూరితం చేస్తున్నారు. చారిత్రాత్మకంగా, సాంప్రదాయమైన గోడలుండగా వాటిని బలోపేతం చేసేపని, కొత్త గోడలు నిర్మించే పని ముమ్మరంగా చేస్తున్నారు. పాత గోడలను, కొత్త గోడలను కూల్చాల్సిన బాధ్యత కళాకారులపై ఉంది" ఉందని చెప్పారు. ''కేరళ, తమిళనాడు రాష్ట్రంలో స్వేచ్ఛ వాయువుల్ని పీల్చగలుగుతున్నాము. దేశం నిషేధం విధించిన మంచి సినిమాలు, మంచి నాటకాలు ప్రదర్శించగలుగుతున్నాం. ఇలాంటి కల్చరల్ మహాసభలు దేశవ్యాప్తంగా చాలా అవసరమని" మద్రాసు సంగీత కారుడు టి.ఎం.కృష్ణ అభిప్రాయపడ్డారు. ఇండియన్ కల్చరల్ కాంగ్రెస్ ముగింపు సభలో భారతీయ సినీ నటుడు మమ్ముట్టి పాల్గొన్నారు. 'మనిషిని జైలులో పెట్టడం, రాజ్యాలకు సులువు కానీ ఆలోచనలను, సత్యాన్ని బంధించడం ఎవరికైనా అసాధ్యమని ,ద్వేషానికి ప్రేమతోనే జవాబులివ్వాలి' అని పేర్కొన్నారు. "కేరళలో నాటకరంగం చాలా గొప్ప పాత్రను పోషించింది. 'నువ్వు నన్ను కమ్యూనిస్టుని చేశావు' అనే ఒక నాటకం 1950లో రంగస్థలం సాధించిన ఒక గొప్ప విజయం. 1957లో కమ్యూనిస్టులను కేరళలో అధికారంలోకి తెచ్చేంతగా నాటకాలు ఉపయోగపడ్డాయి. ప్రజల్ని ఎంతగానో ఆలోచింపజేశాయి. అందుకు కళలు నాటకాలు ఒక తుఫాన్‌లా ప్రజల్ని కదిలించాయని" గుర్తుచేశారు. ఈ మహాసభల్లో ప్రముఖుల ప్రసంగాలన్నీ కూడా కొత్త ఆలోచనలకు బీజం వేశాయి. కళారంగాల్లో, పనిచేసేవారు హేతుదృష్టితో, సత్యశోధనకు, స్వతంత్ర పరిశోధనలకు పూనుకోవాలి. స్వేచ్ఛగా, నిక్కచ్చిగా రాయ టానికి, తినటానికి, బతకటానికి అవకాశం రోజురోజుకూ తగ్గిపోతున్న ఈ పరిస్థితులపై తలపడాలి. మూఢత్వానికి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని నిర్మించాలి. సాంస్కృతిక పోరాటాలకు సిద్ధం చేయాలి. నాటకమెప్పుడు ఆగిపోదు, నడుస్తూనే ఉంటుంది. విశ్వాసాల కన్నా విజ్ఞానం విశాలమైనది. నిరంతరం తార్కిక అన్వేషణతోనే జ్ఞానాన్ని పెంచుకోవాలి. గత చరిత్రను విశ్లేషించుకోవాలి. భవిష్యత్తును మానవీయంగా ప్రజా స్వామికంగా నిర్మించుకోవాలి. అప్పుడే మన నాగరికత వికసిస్తుంది. ఇవన్నీ సాంస్కృతిక విశాల ఐక్యవేదికల ద్వారా మాత్రమే అధిగమించగలం. పౌర సమాజంలో సహజీవన సంస్కృతిని సౌభ్రాతృత్వ భావనలను పెంపొందించే ప్రజాస్వామ్య వాదులు అందరితో కలిసి పనిచేయాలి. ఒక నూతన సంస్కృతిని పాదుకొల్పాలి. ప్రకృతిని నిరంతరం కాపాడుకోవాలి. సమాజంలో "తీసివేతలకు సాంస్కృతిక కూడికలే జవాబులు". ఈ మహాసభలు సకల కళల్ని, సాహిత్యాన్ని, సాంస్కృతిక రంగాల్లోని ప్రముఖులను ఒకచోట చేర్చాయి. భారతదేశపు బహుళ సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పాయి.



# ఏ వడ్డీ మంచిది?

సంపాదన ఎంత పెరిగినా.. అప్పుల తిప్పలు మాత్రం తప్పడం లేదు. ఇంటి కోసమో.. కారు కొనడానికో.. వ్యక్తిగత అవసరాలకో రుణాలు తీసుకోవాల్సి వస్తున్నది. ఇలాంటి సందర్భాల్లో వడ్డీరేట్ల గురించి కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఎందుకంటే.. ఈ వడ్డీరేట్లే రుణగ్రహీతలపై ఆర్థిక భారం పెరిగేలా చేస్తాయి. ప్రస్తుతం బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు.. రెండు రకాల వడ్డీ రేట్లను వసూలు చేస్తున్నాయి. అవి.. ఫిక్స్‌డ్ వడ్డీరేటు, ఫ్లోటింగ్ వడ్డీరేటు. అప్పులు చేయడంలో ఆరితేరినవారికి వీటి గురించి తెలిసినా.. కొత్తవారికి కొంచెం కొత్తగానే అనిపిస్తాయి. పూర్తిగా తెలుసుకుంటేనే.. ఆ తర్వాత ఆర్థికభారం పడకుండా కాపాడతాయి. ఫిక్స్‌డ్ రేట్లు: ఈ వడ్డీరేట్లు ఎప్పుడూ స్థిరంగానే ఉంటాయి. లోన్ తీసుకున్నప్పటి నుంచి.. టెన్యూర్ ముగిసేవరకు వడ్డీరేటు ఒకేరకంగా ఉంటుంది. ప్రతినెలా చెల్లించాల్సిన ఈఎంఐ కూడా అంతే ఉంటుంది. కాబట్టి, నెలకు ఎంత ఈఎంఐ కట్టాలో ముందే అవగాహన ఉంటుంది. ముఖ్యంగా.. ఎక్కువ రోజులు టెన్యూర్ లోన్ల కోసం ఈ ఫిక్స్‌డ్ వడ్డీరేట్లు బాగుంటాయి. ఫ్లోటింగ్ రేట్లు: ఇవి మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా మారుతూ ఉంటాయి. ఫిక్స్‌డ్ రేట్ల కంటే తక్కువగా ఉండే ఈ ఫ్లోటింగ్ వడ్డీరేట్లు.. దీర్ఘకాలిక రుణాలకు ప్రయోజనకరంగా ఉంటాయి. సుదీర్ఘకాలంలో వడ్డీరేటు తగ్గింపుల నుంచి ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుంది. ఆర్బీఐ రెపో రేటును తగ్గించినప్పుడు, బెంచ్‌మార్క్ రేటు తగ్గినప్పుడు ఫ్లోటింగ్ రేటు కూడా తగ్గుతుంది. అంటే.. ఇంటి రుణంపై వడ్డీరేటు కూడా తగ్గుతుంది. దాంతో, నెలనెలా కట్టాల్సిన ఈఎంఐ కూడా తక్కువ అవుతుంది. అంతేకాదు, పలు బ్యాంకులు/ఆర్థిక సంస్థలు.. రుణాలను ముందస్తుగా చెల్లిస్తే పెనాల్టీని వసూలు చేస్తుంటాయి.

అదే.. ఫ్లోటింగ్: వడ్డీరేట్‌లో తీసుకున్న రుణాలకు ఈ సమస్య ఉండదు. కాబట్టి, ఎలాంటి ఇబ్బంది లేకుండానే రుణాలను ముందస్తుగా తీర్చే అవకాశం ఉంటుంది. అదే సమయంలో.. ఫ్లోటింగ్ వడ్డీరేట్లకు కొన్ని ప్రతికూలతలు కూడా ఉంటాయి. ఆర్బీఐ రెపోరేటు పెంచినప్పుడు, బెంచ్‌మార్క్ రేటు కూడా పెరుగుతుంది. అప్పుడు మీరు చెల్లించాల్సిన వడ్డీ రేటుతోపాటు ఈఎంఐ లేదా రుణ కాలవ్యవధి పెరుగుతుంది. ఇది.. తక్కువ ఆదాయ వర్గాలకు ఇబ్బందికరంగా మారుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈఎంఐ డిఫాల్ట్ అయితే.. క్రెడిట్ స్కోరు తగ్గిపోతుంది. అందుకే ఫ్లోటింగ్ వడ్డీ రేటుతో లోన్ తీసుకునేటప్పుడు అన్ని విషయాలూ ముందుగానే చూసుకోవాలి... ఈ రెండిట్లో ఏ వడ్డీరేటును ఎంచుకోవాలనేది వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా అప్పులు తిరిగి చెల్లించగలిగే సామర్థ్యం, రుణగ్రహీతల ఆర్థిక స్తోమతను బట్టి నిర్ణయాలు తీసుకోవాలి. దీర్ఘకాలిక ప్రణాళికలు ఉన్నవారు, ప్రతినెలా చెల్లించే ఈఎంఐ మారకూడదని అనుకునేవారికి ఫిక్స్‌డ్ వడ్డీరేటు బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు. బ్యాంకుల్లో వడ్డీరేట్లు తగ్గే అవకాశాలు ఉన్నప్పుడు, తక్కువ సమయంలోనే రుణాలు తీర్చేస్తామని అనుకునేవారు ఫ్లోటింగ్ వడ్డీరేట్లు ఎంచుకోవడం ఉత్తమమని సూచిస్తున్నారు.

# సాధనతో సాధ్యమే




చిన్నప్పుడు చదివిన కుందేలు, తాబేలు పరుగు పందెం కథ గుర్తుంది కదా! నిర్లక్ష్యం ఎంత ప్రమాదమో ఆ కథ చెబుతుంది. అలాగే పట్టుదలే గెలుపుబాట అని చూపుతుంది. ఆ తాబేలు పరుగునే ఆదర్శంగా తీసుకుంది ప్రముఖ ఆంత్రప్రెన్యూర్ వినీతా సింగ్. సోనీ టీవీలో ప్రసారమయ్యే 'షార్క్ ట్యాంక్ ఇండియా' కార్యక్రమం జడ్జిగా కూడా సేవలు అందిస్తున్నది. చిన్నప్పటి నుంచి వినీతకు నడక అంటే ఇష్టం. మారథాన్ పరుగులో నిర్దేశిత సమయంలో లక్ష్యాన్ని అందుకోవాలని ఉండేది. వేగాన్ని, దూరాన్ని పట్టించుకోకుండా తన సామర్థ్యాన్ని పెంచుకోవడం కోసం చాలా కాలంగా ప్రయత్నిస్తున్నది. మొదట్లో చాలా సమయంపాటు నడిచేదట. కొన్నాళ్లకు నడక వేగం పెంచింది. ఇంకొన్నాళ్లకు పరుగు అందుకుంది. వారం వారం దూరాన్ని పెంచుకుంటూ పరుగు తీసింది. పదిహేడేండ్లుగా పరుగు ఒక కళగా సాధన చేసింది. ఇటీవల జరిగిన ముంబయి మారథాన్‌లో 42 కిలోమీటర్ల దూరాన్ని 3 గంటల 58 నిమిషాల 21 సెకన్లలో చేరుకుని 'ఔరా!' అనిపించుకుంది. 'జీవితంలో ఏదైనా సాధించాలనే ప్రయత్నంలో వెంటనే విజయాన్ని ఆశించడం తప్పు కాదు. అయితే, దానికి తగినంత సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి. పరిస్థితులు అనుకూలించకపోయినా.. నిరుత్సాహపడొద్దు. అన్నిటినీ మించి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు' అని చెప్పుకొచ్చింది వినీత.

# ఎక్కువైతే ముప్పే!



ఎండ మండిపోతున్నది. ఇలాంటి వేడి వాతావరణంలో చల్లచల్లని పానీయాలు తాగాలనిపిస్తుంది. ముఖ్యంగా, చెరకు రసం.. అమృతంలా కనిపిస్తుంది. అందుకు తగ్గట్టు అనేక ప్రయోజనాలనూ అందిస్తుంది. అయితే, వేసవితాపం నుంచి ఉపశమనం ఇస్తుందని గ్లాసులకు గ్లాసులు తాగేయడం ఏమంత మంచిదికాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఐసీఎంఆర్ కూడా ఇదే చెబుతున్నదని అంటున్నారు. నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్‌హెచ్ఎస్, ఇంగ్లాండ్) సూచనల ప్రకారం.. పెద్దవాళ్లు రోజుకు 30 గ్రా. కంటే ఎక్కువ చక్కెరను తీసుకోవద్దు. 7 నుంచి 10 ఏళ్ల పిల్లలు 24 గ్రా. కంటే తక్కువగా, 4 నుంచి 6 ఏళ్ల పిల్లలు 19 గ్రా. కన్నా తక్కువగా చక్కెరను తీసుకోవాలి. ఆ పరిమితి దాటితే.. ఆరోగ్యానికి హానికరం. అయితే, 100 మి.లీ చెరకు రసంలో 13 నుంచి 15 గ్రా. చక్కెర ఉంటుందని పరిశోధనల్లో తేలింది. ఈక్రమంలో రోజుకు రెండుగ్లాసుల చెరకు రసం తీసుకున్నా.. 400 - 450 మి.లీ తాగినట్లే! ఈ లెక్కన శరీరంలోకి 45 - 50 గ్రా. చక్కెర చేరుతుంది. ఇది దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) కూడా ఇదే విషయం వెల్లడించింది.

**పరిమితి ఉంటేనే..:** చెరకు రసం ఆరోగ్యానికి అనేక రకాలుగా మేలుచేస్తుంది. అయితే, పరిమితి దాటితే.. అనారోగ్యం కలుగుతుంది. చెరకు రసంలో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్, ఐరన్, పొటాషియం, భాస్వరం, కాల్షియం, మెగ్నీషియం, యాంటి ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇవి.. వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తాయి. జీర్ణ సమస్యలతోపాటు మలబద్ధకాన్నీ నివారిస్తాయి. దంతాలు, ఎముకలకు బలాన్ని ఇస్తాయి. చెరకు రసం.. అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గించి, గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తుంది.

# సులభంగా.. ఏసీ శుభ్రం!



ఏటికేడు వేసవి ఉష్ణోగ్రతలూ పెరిగిపోతున్నాయి. దాంతో, ఫ్యాన్లు కూలర్లు పక్కన పడేసి.. ఎయిర్ కండిషనర్లు కొనాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. ఒకప్పుడు ఉన్నత వర్గాలకే పరిమితమైన ఏసీలు.. ఇప్పుడు మధ్యతరగతి ఇళ్లలోనూ కొలువుదీరుతున్నాయి. అయితే, ఏసీలను ఎక్కువశాతం మంది ఏడాదిలో మూడునాలుగు నెలలు మాత్రమే వినియోగిస్తుంటారు. వేసవి ముగియగానే.. వాటిని ఆన్ చేయడమే మర్చిపోతారు. మళ్లీ మార్చి నుంచే.. ఏసీల వాడకం మొదలుపెడతారు. ఏసీని మళ్లీ వాడాలంటే.. మొదటగా దాన్ని క్లీన్ చేయాలి. నిజానికి ఆయా సంస్థల టెక్నీషియన్లతోనే ఏసీలను సర్వీసింగ్ చేయించుకుంటే మంచిది. అదనపు ఖర్చు ఎందుకని, మీరే క్లీన్ చేసుకోవాలని అనుకుంటే.. కొన్ని విషయాలను మాత్రం తప్పకుండా ఫాలో కావాలి. విండో ఏసీ, స్లిట్ ఏసీ.. రెండిటిలోనూ 'ఫిల్టర్' అత్యంత ముఖ్యమైనది. వీటితోనే ఏసీ బాగా పనిచేస్తుంది. మంచి కూలింగ్ రావాలంటే.. ఫిల్టర్ బాగుండాల్సిందే! అయితే, ఏసీ ఫిల్టర్లను శుభ్రం చేసేటప్పుడు కొందరు చిన్నచిన్న తప్పులు చేస్తుంటారు. దాంతో ఫిల్టర్లు దెబ్బతిని, పాడైపోతాయి. వాటిని బాగు చేయించాలంటే.. చాలా ఖర్చు కూడా! కాబట్టి, ఏసీ దెబ్బతినకుండా ఉండాలంటే తగిన సూచనలు పాటించాలి. ఏసీ ఫిల్టర్లను ప్రతి రెండు వారాలకు ఒకసారి శుభ్రం చేస్తుండాలి. ఇందుకోసం వాక్యూమ్ క్లీనర్‌ను వాడటం మంచిది. దీనికి సున్నితంగా ఉండే బ్రష్‌ను అటాచ్ చేసుకొని, ఫిల్టర్‌ను క్లీన్ చేసుకుంటే ఇట్టే శుభ్రమవుతాయి. గోరువెచ్చని నీటిలో తేలికపాటి డిటర్జెంట్ లేదా డిష్ సోప్ కలిపి ఫిల్టర్‌ను శుభ్రం చేయాలి. ఆ తర్వాత శుభ్రమైన నీటితో కడిగి.. గాలికి ఆరనివ్వాలి. ఒక స్ప్రే బాటిల్‌లో వేడినీళ్లు, లిక్విడ్ సోప్ కలిపి.. ఏసీ కాయిల్స్‌ను శుభ్రం చేయడానికి వాడుకోవాలి. దీంతో కాయిల్స్ పూర్తిగా శుభ్రమవుతాయి. ఏసీ నెట్‌పై పేరుకుపోయే దుమ్మూధూళిని తొలగించడంలో బ్లోయర్ లేదా వాక్యూమ్ క్లీనర్ సమర్థంగా పనిచేస్తుంది.

**ఈ తప్పులు చేయకండి:** ఏసీలను శుభ్రం చేయడానికి వాషింగ్ డిటర్జెంట్‌ను ఉపయోగించకూడదు. ఇది ఏసీ ఫిల్టర్‌ను దెబ్బతీస్తుంది. ఏసీ ఫిల్టర్ చాలా సన్నగా, సున్నితంగా ఉంటుంది. గట్టిగా ఉండే బ్రష్‌తో వీటిని శుభ్రం చేయాలని ప్రయత్నిస్తే.. అవి పాడయ్యే ప్రమాదం ఉంటుంది. బట్టలు ఉతికే బ్రష్ కూడా.. ఏసీ ఫిల్టర్‌కు హాని కలిగిస్తుంది. ఎక్కువ దారాలు ఉండే వస్త్రాన్ని ఉపయోగించినా.. ఏసీ ఫిల్టర్ దెబ్బతింటుంది. ఫిల్టర్‌ను శుభ్రం చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. అది గోడకైనా, నేలకైనా తగిలితే.. ఏసీ ఫిల్టర్ పాడవుతుంది.

# మీరు రోజూ తాగే టీ లేదా కాఫీలకు బదులుగా ఈ డ్రింక్స్‌ను తాగండి..



చాలా మంది ఉదయం నిద్ర లేచిన వెంటనే తమ రోజును టీ లేదా కాఫీతో ప్రారంభిస్తారు. కొందరు రోజు మొత్తం టీ లేదా కాఫీలను అదే పనిగా తాగుతుంటారు కూడా. అయితే టీ, కాఫీలను మోతాదుకు మించి తాగితే ఆరోగ్యానికి చేటు చేస్తాయి. శరీరంలో కెఫీన్ స్థాయిలు పెరిగిపోతాయి. ఇది అనేక అనారోగ్యాలకు దారి తీస్తుంది. శరీరంలో కెఫీన్ పెరిగితే జీర్ణ సమస్యలు వస్తాయి. గుండె దడగా ఉంటుంది. బీపీ పెరిగిపోతుంది. రాత్రిపూట నిద్ర సరిగ్గా పట్టదు. ఇలా శరీరంలో అధికంగా ఉండే కెఫీన్ మనకు అనేక రకాలుగా హాని చేస్తుంది. అయితే టీ, కాఫీ తాగకపోతే ఎలా..? వాటిని తాగకుండా ఎలా ఉండగలం..? అని అనుకునే వారు ఇప్పుడు చెప్పబోయే పలు డ్రింక్స్‌ను తాగవచ్చు. వీటిని టీ లేదా కాఫీకి ప్రత్యామ్నాయంగా సేవించవచ్చు. వీటిల్లో ఎలాంటి హానికర సమ్మేళనాలు ఉండవు. కనుక ఈ డ్రింక్స్‌ను తాగితే ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు.

**గ్రీన్ టీ..:** టీ, కాఫీలకు బదులుగా గ్రీన్ టీని తాగడం అలవాటు చేసుకోండి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. అధిక బరువు తగ్గుతారు. కమోమిల్, పెప్పర్ మింట్, మందార పువ్వులతో చేసిన హెర్బల్ టీలను సేవిస్తుండాలి. టీ లేదా కాఫీకి ప్రత్యామ్నాయంగా ఈ పానీయాలను సేవించవచ్చు. ఇవి జీర్ణ క్రియను మెరుగు పరుస్తాయి. వీటిల్లో కెఫీన్ ఉండదు. ఒత్తిడిని తగ్గిస్తాయి. శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణను అందిస్తాయి. టీ లేదా కాఫీకి ప్రత్యామ్నాయంగా మచా టీని కూడా సేవించవచ్చు. ఇది ఆకుపచ్చ రంగులో ఉంటుంది. అంత ఆకర్షణీయంగా ఉండదు. కానీ ఈ టీని తాగితే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు. ఈ టీలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలోని శక్తి స్థాయిలను పెంచుతాయి.

**పసుపు టీ..:** టీ లేదా కాఫీలకు బదులుగా పసుపు టీని కూడా తాగవచ్చు. కాస్త పసుపును నీటిలో వేసి మరిగించి తాగాల్సి ఉంటుంది. పసుపులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి. పసుపు రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. గాయాలు, పుండ్లు త్వరగా మానేలా చేస్తుంది. దాల్చిన చెక్క, యాలకులు, అల్లం వేసి తయారు చేసిన కషాయాన్ని టీ లేదా కాఫీకి బదులుగా తాగవచ్చు. ఇది జీర్ణక్రియను పెంచుతుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది.

**కొబ్బరి నీళ్లు..:** కొబ్బరి నీళ్లను కూడా టీ, కాఫీలకు మంచి ప్రత్యామ్నాయం అని చెప్పవచ్చు. మీకు టీ లేదా కాఫీ తాగాలని అనిపిస్తే కొబ్బరి నీళ్లను ఒక గ్లాస్ తాగండి చాలు, ఎంతో మేలు జరుగుతుంది. ఈ నీళ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కనుక బరువు పెరుగుతామన్న భయం ఉండదు. అలాగే కొబ్బరి నీళ్లను తాగితే శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. ఎండ వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలోని వేడి తగ్గి చల్లగా మారుతుంది. ఇక టీ, కాఫీలకు బదులుగా వెజిటబుల్ జ్యూస్‌ను కూడా తాగవచ్చు. కీరదోస, నిమ్మ, టమాటా, బీట్‌రూట్, క్యారెట్ వంటివి వేసి జ్యూస్ తయారు చేసి తాగితే మంచిది. ఈ జ్యూస్ వల్ల పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి మన శరీరానికి కావల్సిన విటమిన్లు, మినరల్స్‌ను అందిస్తాయి. కనుక ఈ పానీయాలను మీరు టీ లేదా కాఫీకి బదులుగా సేవించవచ్చు. ఇవి ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.



# వలయాలను వదిలించుకోండి



పెరుగుతున్న స్క్రీన్ టైమ్ వల్ల.. కళ్లు అనారోగ్యానికి గురవుతున్నాయి. ఎండలు, విటమిన్ల లోపం కూడా.. కళ్లకింద నల్లటి వలయాలకు కారణం అవుతున్నాయి. ఈ చిట్కాలు పాటిస్తే.. నల్లటి వలయాలు వదిలిపోతాయి. ఒక టీస్పూన్ నిమ్మరసానికి, కొద్దిగా కీరదోస రసం, చిటికెడు పసుపు కలిపి.. డార్క్ సర్కిల్స్‌పై అప్లయి చేయాలి. 10 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. అయితే, ఈ మిశ్రమం కళ్లలోకి పోకుండా చూసుకోవాలి. ఒక టీస్పూన్ శనగపిండిలో కొద్దిగా పసుపు, టమాట రసం వేసి పేస్ట్‌లా చేసుకోవాలి. దీనిని కంటి చుట్టూ అప్లయి చేసి.. 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. డార్క్ సర్కిల్స్‌ను తగ్గించడంలో రోజ్ వాటర్ ముందుంటుంది. రాత్రి పడుకునే ముందు రోజ్‌వాటర్‌ను కళ్లపై అప్లయి చేసి.. సున్నితంగా మర్దనా చేయాలి. దీనివల్ల డార్క్ సర్కిల్స్ తగ్గడంతోపాటు కళ్లకు చల్లదనం లభిస్తుంది. కాటన్ బాల్స్‌ను రోజ్ వాటర్‌లో ముంచి.. కళ్లపై పెట్టుకోవాలి. 10 నిమిషాల తర్వాత తీసేయాలి. ఇలారోజూ చేస్తే మెరుగైన ఫలితాలు కనిపిస్తాయి. విటమిన్ ఇ నూనె, కొబ్బరినూనె, ఆలివ్ నూనె మూడింటినీ కలిపి రాత్రి పడుకునే ముందు.. కళ్ల చుట్టూ అప్లయి చేయాలి. వేళ్లతో సున్నితంగా మసాజ్ చేసుకోవాలి. తెల్లారేసరికి చర్మం మరింత కాంతిమంతంగా కనిపిస్తుంది.

# ఆలస్యం.. విషం!



'ఆలస్యం అమృతం విషం!'.. అనే సూత్రం భోజనం విషయంలోనూ వర్తిస్తుందని చెబుతున్నారు ఆహార నిపుణులు. ఉరుకుల పరుగుల జీవితాలు, రాత్రి విధులు, పార్టీలు.. ఇలా పలు కారణాల వల్ల చాలామంది రాత్రి భోజనాన్ని ఆలస్యంగా ముగిస్తున్నారు. ఇలాంటి అలవాటు ఆరోగ్యానికి ఏమాత్రం మంచిదికాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాత్రి భోజనం లేటైతే.. పలు అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని చెబుతున్నారు. ఆలస్యంగా తినే ఆహారం.. త్వరగా జీర్ణమవ్వదు. దీంతో గ్యాస్, అసిడిటీ, కడుపుబ్బరం వంటి జీర్ణ సంబంధ సమస్యలు ఎదురవుతాయి. ఇక ఇలా భోజనం చేసి, అలా పడుకొంటే.. నిద్రకు ఆటంకం కలుగుతుంది. జీర్ణక్రియ కూడా నెమ్మదిస్తుంది. అర్ధరాత్రి భోజనం చేయడం కొందరికి అలవాటు. దీర్ఘకాలంలో ఈ అలవాటు గుండెకు హాని కలిగిస్తుంది. ఇక ఆహారం తీసుకోకపోవడం ఆలస్యమైతే.. జీవక్రియ మందగిస్తుంది. ఫలితంగా శరీరంలో కొవ్వు పెరగడం మొదలై.. ఊబకాయం బారినపడే ప్రమాదం ఉంటుంది. రాత్రిపూట కొవ్వులు, చక్కెరతో కూడిన ఆహారం ఎక్కువగా తీసుకుంటే.. పేగు క్యాన్సర్ ముప్పు పెరుగుతుంది. రాత్రిపూట ఆలస్యంగా భోజనం చేయడం హార్మోన్ల అసమతుల్యతకూ దారితీస్తుంది. మానసిక ఒత్తిడి, డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యలను తెచ్చిపెడుతుంది. కాబట్టి భోజనానికి, నిద్రకు మధ్య కనీసం మూడు గంటలైనా విరామం ఉండాలి. రాత్రి భోజనం తర్వాత ఓ 15 నిమిషాలైనా నడవాలి.

# పీఎఫ్ వడ్డీ రేటు ఈసారి 8.25%..!




ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ(ఈపీఎఫ్‌వో) వరుసగా మూడో ఏడాది ఉద్యోగుల భవిష్య నిధి డిపాజిట్లపై వడ్డీరేటును 2025-26 సంవత్సరం కోసం 8.25 శాతంగా ఖరారుచేసింది. గత ఏడాది ఫిబ్రవరిలో 2024-25 సంవత్సరం కోసం వడ్డీ రేటును 8.25 శాతంగా ఈవీఎఫ్‌వో కొనసాగించింది. 2022-23లో 8.15 శాతం ఉన్న వడ్డీ రేటును 2023-24 సంవత్సరానికి 8.25 శాతానికి స్వల్పంగా పెంచిన ఈపీఎఫ్‌వో వరుసగా మూడో సంవత్సరం కూడా ఇదే రేటును కొనసాగించింది. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మాన్సుఖ్ మాండవీయ నేతృత్వంలో సోమవారం సమావేశమైన సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్రస్టీస్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఈపీఎఫ్ డిపాజిట్లపై 8.25 శాతం వడ్డీని జమచేయాలని సిఫార్సు చేసినట్లు మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. వడ్డీ రేటును కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన తర్వాత సభ్యుల ఖాతాల్లో వడ్డీని ఈపీఎఫ్‌వో జమచేస్తుందని పేర్కొన్నది. నిర్వహణలో లేని ఖాతాల మూసివేత కోసం ఓ పైలట్ ప్రాజెక్టుకు సీబీటీ ఆమోదం తెలిపింది. రూ.1,000 అంతకన్నా లోపు క్లెయిమ్ చేసుకోని బ్యాలెన్సులను చెల్లించేందుకు ఉద్దేశించిన ఈ పైలట్ ప్రాజెక్టు కింద ఎటువంటి దరఖాస్తు తీసుకోకుండా ఈపీఎఫ్‌వో సభ్యుల ఖాతాలో డబ్బు జమచేయడం జరుగుతుంది.

ఆర్థిక సంవత్సరానికి ఈపీఎఫ్ డిపాజిట్లపై 8.25 శాతం వడ్డీని జమచేయాలని సిఫార్సు చేసినట్లు మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. వడ్డీ రేటును కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన తర్వాత సభ్యుల ఖాతాల్లో వడ్డీని ఈపీఎఫ్‌వో జమచేస్తుందని పేర్కొన్నది. నిర్వహణలో లేని ఖాతాల మూసివేత కోసం ఓ పైలట్ ప్రాజెక్టుకు సీబీటీ ఆమోదం తెలిపింది. ఇది విజయవంతమైన తర్వాత దీన్ని రూ.1,000 కన్నా ఎక్కువ బ్యాలెన్సు ఉన్న ఖాతాలకు వర్తింపచేయాలని ఈపీఎఫ్‌వో భావిస్తున్నది.

## రూ. 3.12 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులు




'హైదరాబాద్ కేవలం టెక్నాలజీ సేవలు అందించే స్థాయి నుంచి, ప్రపంచస్థాయి ఆవిష్కరణలు సృష్టించే కేంద్రంగా మారుతోంది. జీసీసీల ఏర్పాటులోనూ నగరం ఎంతో కీలకంగా ఉంటోంది' అని హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ (హైసియా) వెల్లడించింది. ఇక్కడి నుంచి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.3.12 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులు నమోదయ్యే అవకాశముందని పేర్కొంది. 10 లక్షలకు మించి ఉద్యోగులు ఐటీ రంగంలో సేవలు అందిస్తున్నారని వివరించింది. అంకురాలు, ఇతర చిన్న సంస్థల్లోని సిబ్బందినీ కలిపితే, ఇంకా ఎక్కువగానే ఉంటారని వెల్లడించింది. తెలంగాణ ప్రభుత్వం, ఎస్‌టీపీఐ భాగస్వామ్యంతో హైసియా 33వ వార్షిక సదస్సును ఈ నెల 5న నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్య అతిథులుగా హాజరవుతారని హైసియా అధ్యక్షుడు ప్రశాంత్ నందెళ్ల సోమవారం తెలిపారు. 'ఇంటెలిజెన్స్ ఎవ్రీవేర్: లీడింగ్ ది న్యూ ఎరా ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్' ఇతివృత్తంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ ఐటీ ప్రస్థానాన్ని వివరించే 'మేకింగ్ ఐటీ హ్యాపెన్' టేబుల్ బుక్, 'స్కేల్ అట్ హైదరాబాద్' నివేదికలనూ విడుదల చేయనున్నట్లు తెలిపారు.

ఉత్తమ ఐటీ కంపెనీలు, స్టార్టప్‌లకు అవార్డులు ప్రదానం చేయనున్నట్లు వివరించారు. అంకురాల అవార్డుల కోసం 294 దరఖాస్తులు రాగా, తుది జాబితా కోసం 40 సంస్థలను ఎంపిక చేశామని.. 10 సంస్థలకు అవార్డులు ఇస్తామని హైసియా ఉపాధ్యక్షుడు బిపిన్ పెండ్యాల వివరించారు. ఎంపికైన వాటిలో 36% స్టార్టప్‌లు సిరీస్ ఏ, బీ రౌండ్ల ద్వారా నిధులు సమీకరించాయని పేర్కొన్నారు. 12% స్టార్టప్‌లు ఏటా రూ.9 కోట్ల వార్షిక ఆదాయాన్ని మించినట్లు తెలిపారు. ఈ సదస్సులో భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కృష్ణ ఎల్ల, అనంత్ టెక్నాలజీస్ వ్యవస్థాపకులు సుబ్బారావు పావులూరి సహా పలువురు జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు ప్రసంగించనున్నట్లు తెలిపారు.

# 98.44 శాతం రూ.2 వేల నోట్లు వెనక్కి!




చలామణీలో ఉన్న 98.44 శాతం రూ.2 వేల నోట్లు తిరిగి బ్యాంకులకు చేరాయని భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) సోమవారం ప్రకటనలో వెల్లడించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 28 నాటికి ఇంకా రూ.5,551 కోట్ల విలువైన పెద్ద నోట్లు ఇంకా ప్రజల వద్దే ఉన్నాయని తెలిపింది. 2023, మే 19న రూ. 2,000 నోట్ల ఉపసంహరణ ప్రకటన వెలువడే సమయానికి వ్యవస్థలో మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు ఉన్నాయి. ఈ నోట్లను ఆర్‌బీఐ చలామణి నుంచి ఉపసంహరించుకున్నప్పటికీ అవి చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతాయి. ఎవరి వద్దనైనా ఆ నోట్లు ఉంటే ఆర్‌బీఐ కార్యాలయాల్లో డిపాజిట్ చేయవచ్చు లేదా మార్చుకోవచ్చు. 2023, అక్టోబర్ 9వ తేదీ నుంచి ఆయా నోట్లను వ్యక్తులు, సంస్థలు ఆర్‌బీఐ ఆఫీసుల్లో అందజేస్తే, ఆ మొత్తాన్ని వారి అకౌంట్లలో డిపాజిట్ చేసే అవకాశం కల్పించింది. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఉన్న పోస్టాఫీసుల నుంచి కూడా ప్రజలు తమ వద్ద రూ. 2,000 నోట్లను ఆర్‌బీఐకి పోస్టల్ రూపంలో పంపి, తమ అకౌంట్లలో క్రెడిట్ చేయించుకొనే వీలు కల్పించింది.

## ప్రపంచమే మన మార్కెట్‌నాణ్యతలో రాజీ పడొద్దు



భారత్ అంతర్జాతీయ వాణిజ్యం లో సరికొత్త మైలురాళ్లను అధిగమిస్తోందని, పరిశోధన, అభివృద్ధిపై భారీగా పెట్టుబడులు పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలతో భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు మన పారిశ్రామికవేత్తలకు అపారమైన అవకాశాలను కల్పిస్తున్నాయని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే మనం ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా ఉత్పత్తులను తయారు చేయడమే కాకుండా, వాటిని మించిన నాణ్యతను సాధించాలని పిలుపునిచ్చారు. అలాగే మన శక్తి సామర్థ్యాలను, తెలివితేటలను కేవలం ఒక్క అంశంపైనే కేంద్రీకరించాల్సి వస్తే, అది కచ్చితంగా 'నాణ్యత' మాత్రమే కావాలని ప్రధాని నొక్కి చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్లో భారత్ తన ముద్ర వేయాలంటే నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని హెచ్చరించారు.

మన వస్తువులు కేవలం మేలైనవిగా ఉండటమే కాకుండా, ఇతర దేశాల ప్రజల అవసరాలను, వారి అంచనాలను మించి ఉండాలని సూచించారు. ఇందుకోసం నిరంతరం అధ్యయనం చేస్తూ, ప్రపంచ మార్కెట్ ధోరణులను అర్థం చేసుకోవడం అత్యవసరమని ఈ సందర్భంగా ఆమర వివరించారు. విదేశీ వినియోగదారులకు అనువైన ఉత్పత్తులను సృష్టించినప్పుడే మనం ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా లభించే ప్రయోజనాలను పూర్తిస్థాయిలో అందుకోగలమని మోదీ పేర్కొన్నారు. "అభివృద్ధి అనే రహదారి మీ కోసం సిద్ధంగా ఉంది, దానిని ఉపయోగించుకోవాల్సింది మీరే" అంటూ పారిశ్రామిక రంగానికి దిశానిర్దేశం చేశారు.

## ఇరాన్ దాడులతో అమెజాన్ క్లౌడ్ యూనిట్లలో అంతరాయం




పశ్చిమాసియా ప్రాంతంలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల కారణంగా అంతర్జాతీయ వాణిజ్య, వ్యాపార కార్యకలాపాల్లో గందరగోళం నెలకొంది. అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ ప్రతీకార దాడుల మధ్య గ్లోబల్ టెక్ దిగ్గజం అమెజాన్ క్లౌడ్ యూనిట్లలో సమస్యలు తెలత్తాయని వెల్లడించింది. ముఖ్యంగా బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)లోని అమెజాన్ క్లౌడ్ యూనిట్ డేటా సెంటర్లలో సోమవారం కనెక్టివిటీ సమస్యలు ఎదురయ్యాయని కంపెనీ తెలిపింది. ఇరాన్ దాడులు గల్ఫ్ వ్యాప్తంగా విమానాశ్రయాలు, ఓడరేవులు, నివాస ప్రాంతాలను తాకాయి. ఈ క్రమంలోనే తమ డేటా సెంటర్లను కూడా తాకడంతో మంటలు ఏర్పడ్డాయి.

యూఏఈలోని క్లౌడ్ యూనిట్ ఏడబ్ల్యూఎస్ జోన్‌లలో ఒకదానికి పూర్తిగా విద్యుత్తు సౌకర్యం లేకుండా పోయింది. తర్వాత కొంత రికవరీ సాధించామని, అయినప్పటికీ అదనపు కనెక్టివిటీ సమస్యలు, ఎర్రర్ కొనసాగుతోందని అమెజాన్ వివరించింది. దీనికి సంబంధించి దర్యాప్తు చేస్తున్నందున కస్టమర్లు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని సిఫార్సు చేసింది. అలాగే, కంపెనీకి చెందిన బహ్రెయిన్ డేటా సెంటర్‌లో కూడా కనెక్టివిటీ సమస్యలు నెలకొన్నాయని సమాచారం. దీనిపై కంపెనీ స్పష్టమైన వివరాలు వెల్లడించలేదు.

## ఖతార్‌లో గ్యాస్ ఉత్పత్తి నిలిపివేత..



ఖతార్‌లోని కీలక ఇంధన కేంద్రాలైన రాస్ లఫాన్, మెసయ్యిద్‌లపై జరిగిన డ్రోన్ దాడుల నేపథ్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్ఎన్‌జీ (ఒఔఉ) ఉత్పత్తి సంస్థ అయిన 'ఖతార్ ఎనర్జీ' తన ఉత్పత్తిని తాత్కాలికంగా నిలిపి వేసింది. ప్రపంచ ఎల్ఎన్‌జీ సరఫరాలో దాదాపు 20 శాతం వాటా కలిగిన ఖతార్ నుంచి సరఫరా ఆగడంతో అంతర్జాతీయ మార్కెట్ ఒక్కసారిగా షాక్‌కు గురైంది. దీని ప్రభావంతో యూరోపియన్ మార్కెట్‌లో గ్యాస్ ధరలు ఏకంగా 50 శాతం పెరిగి, 2022 నాటి రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత అత్యంత గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ మీదుగా రవాణా నిలిచిపోవడం గ్లోబల్ ఎనర్జీ సెక్యూరిటీని ప్రశ్నార్థకం చేస్తోంది. భారతదేశానికి ఖతార్ అతిపెద్ద ఎల్ఎన్‌జీ సరఫరాదారు కావడంతో, ఈ సంక్షోభం మనపై తీవ్ర ప్రభావం చూపే అవకాశంఉంది. భారత్ తన గ్యాస్ అవసరాలలో సుమారు 50 శాతం వాటాను దిగుమతుల ద్వారానే తీర్చుకుంటుండగా, అందులో సగం కంటే ఎక్కువ ఖతార్ నుంచే వస్తుంది. ఉత్పత్తి నిలిపివేత సుదీర్ఘ కాలం కొనసాగితే, దేశీయంగా సీఎన్‌జీ, పీఎన్‌జీ ధరలు పెరగడంతో పాటు ఎరువుల తయారీ, విద్యుత్ ఉత్పత్తి రంగాలపై భారం పడనుంది. ఇప్పటికే భారత పెట్రోలియం శాఖ ప్రత్యామ్నాయ మార్గాల కోసం ఆఫ్రికా, ఆస్ట్రేలియా వైపు చూస్తున్నప్పటికీ, అంతర్జాతీయంగా డిమాండ్ పెరగడం వల్ల దిగుమతి ఖర్చులు పెరిగి సామాన్యుడి జేబుకు చిల్లు పడే ప్రమాదం ఉంది.

## కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు.. భారీ నష్టాల్లో సెన్సెక్స్, నిఫ్టీ





అంతర్జాతీయ పరిస్థితులు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరు స్టాక్ మార్కెట్ల పై తీవ్రంగా చూపింది.

ఈ రోజు ఉదయం నుంచి ప్రతికూల వాతావరణం ఎదుర్కొన్న భారతీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్ సుమారు 900 పాయింట్లు, నిఫ్టీ 300 పాయింట్ల మేర పతనం కావడానికి ఈ అంతర్జాతీయ పరిణామాలు కారణమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొత్త టారిఫ్ విధింపుల హెచ్చరికలు, అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇన్వెస్టర్లలో ఆందోళన కలిగించాయి.

# 'హర్మ్యూజ్' లోకి నౌకలు వస్తే పేల్చేస్తాం

ప్రపంచానికి చమురు సరఫరా చేసే అత్యంత కీలకమైన హర్మ్యూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన సంగతి తెలిసిందే. హర్మ్యూజ్ జలసంధిలోకి ఏవైనా నౌకలు వస్తే పేల్చేస్తామని ఇరాన్ తాజాగా హెచ్చరించింది. దీంతో మిడిల్ ఈస్ట్ యుద్ధం భయంకరమైన మలుపు తిరిగినట్టైంది. అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడులకు ప్రతీకారంగా, ఇరాన్ తన అత్యంత శక్తివంతమైన వ్యూహాన్ని అమలులోకి తెచ్చింది. ప్రపంచ చమురు రవాణాలో ఐదో వంతు వాటా కలిగిన హర్మ్యూజ్ జలసంధిని తాము పూర్తిగా మూసివేస్తున్నామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ అధికారికంగా ప్రకటించింది.

కేవలం మూసివేయడమే కాకుండా, ఈ మార్గం గుండా ఏ దేశానికి చెందిన నౌకలు, ఆయిల్ ట్యాంకర్లు ప్రయాణించడానికి ప్రయత్నించినా, వాటిపై క్షిపణులతో దాడులు చేస్తామని ఇరాన్ కమాండర్ ఇబ్రహీం జబారి అత్యంత కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు. "ఆ ప్రాంతం నుండి ఒక్క చుక్క చమురు కూడా బయటకు వెళ్లనివ్వం" అని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గడగడలాడిస్తున్నాయి. ఈ హెచ్చరిక వెలువడిన వెంటనే అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా ఎగబాకాయి. ఈ దిగ్బంధం వల్ల ముఖ్యంగా భారత్ వంటి దేశాలపై తీవ్ర ప్రభావం పడనుంది.



# మావిగన్‌తో జగన్ కు బంపర్ మైలేజ్



**విజయవాడ,తెలంగాణ దిశ :** వైసీపీ ట్రెడిషనల్ పాలిటిక్స్ కి దూరంగా ఉండే పార్టీ. ఒక భిన్నమైన వైఖరితో సాగే పార్టీ. ప్రచారం విషయంలో చూస్తే ఆపార్టీ తీరే వేరుగా ఉంటుంది. అవతల ప్రత్యర్థి టీడీపీ అయితే పబ్లిసిటీ విషయంలో చాలా స్పీడ్ గా ఉంటుంది. పైగా వ్యూహాలు ఎత్తుగడలలో టీడీపీని మించిన వారు ఉండరు. అలాంటి పార్టీతో వైసీపీ ఎపుడూ పోటీపడలేని స్థితిలోనే ఉంటుంది. అలాంటివి వైసీపీ మావి గన్ అన్న ఒకే ఒక్క స్టెప్ తో ఏకంగా వంద కోట్ల రూపాయిల విలువ చేసే పబ్లిసిటీని ఫ్రీగా కొట్టేసిందా అన్న చర్చ అయితే సాగుతోంది. మావిగన్ అన్నది వైసీపీ కాకతాళీయంగా అన్నదా లేక మనసులో ఉంచుకుని సరైన సమయంలో వదిలిన పంచ్ నా లేక టీడీపీ కూటమి అమరావతి రాజధాని అన్న బలమైన స్లోగన్ ని ఎంతో కొంత అడ్డుకునేందుకు వేసిన పాచికా అన్నది తెలియదు కానీ మావిగన్ మాత్రం జగన్ నోటి వెంట రాగానే సోషల్ మీడియా మొత్తం షేక్ అయింది. అంతే కాదు ఏపీ రాజకీయమంతా మొదట షాక్ అయింది ఆ మీదట హీటెక్కిపోయింది. ఇక మావిగన్ అన్నది ట్రెండింగ్ లో ఉంటూ ట్రోలింగ్ కా బాప్ అనిపించుకుంది. ఇది నెగిటివ్ ప్రచారమా లేక పాజిటివ్ ప్రచారమా అన్నది పక్కన పెడితే వైసీపీని ఎక్కడో తీసికెళ్ళి పెట్టింది అన్నది మాత్రం వాస్తవం అని అంతా అంటున్నారు. వైసీపీ అధినేత 2017 లో నిర్వహించిన భారీ పాదయాత్ర సమయంలో వైసీపీకి వచ్చిన హైప్ పొలిటికల్ గా హైలెట్ అయిన తీరు అందరికీ తెలిసిందే. ఆ తరువాత అంతటి పొలిటికల్ వైబ్రేషన్స్ అయితే వైసీపీకి ఎక్కడా రాలేదు. అధికారంలో ఉన్నపుడు కానీ గడచిన రెండేళ్ళ విపక్ష పాత్రలో కానీ వైసీపీ డిఫెన్స్ మోడ్ లో ఉంటోంది. చాలా సార్లు సైలెంట్ మోడ్ నే నమ్ముకుంది. ఇక అనేక సార్లు కార్నర్ అవుతూ వస్తోంది. కానీ ఇన్నేళ్ళ తరువాత మళ్లీ నాటి హైప్ వైసీపీకి క్రియేట్ అయింది అంటే దానికి వన్ అండ్ ఓన్లీ రీజన్ మావిగన్ అని అంటున్నారు. మావిగన్ అన్న మూడు అక్షరాల పదం వైసీపీని పొలిటికల్ గా ఏపీ రాజకీయ తెర మీద ఫుల్ ఫోకస్డ్ గా నిలిచేలా చేసింది అని అంటున్నారు. ఇక దీని మీద జరిగిన చర్చ ఇంతా అంతా కాదు అది పాజిటివ్ గా జరిగిందా లేక నెగిటివ్ గా జరిగిందా అన్నది పక్కన పెడితే వైసీపీ అన్న పేరు ప్రతీ చోటా నానేలా చేసింది. ఆ విధంగా చూస్తే ఏప్రిల్ నెల మొదటి తేదీన వైసీపీ అధినేత జగన్ వైసీపీ కేంద్ర కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టారు. ఆ రోజున ఆయన మావిగాన్ అని ప్రతిపాదించారు. అంతే నాటి నుంచి దాదాపుగా నెల రోజులుగా అదే సోషల్ మీడియాలో తెగ ట్రెండింగ్ అవుతోంది. ఎంతలా అంటే మరే టాపిక్ కూడా కనీసంగా చర్చకు నోచుకోనంతగా ఈ ఒక్క టాపిక్ తోనే వైసీపీ బహుళ ప్రచారం పొందింది. నిజం చెప్పాలంటే ఈ సమయంలో అంటే వైసీపీ భారీ ఓటమిని అందుకుని విపక్షంలో ఉంటూ కేవలం 11 సీట్లతో చతికిలపడిన వేళ ఆ పార్టీ రాజకీయంగా ఇబ్బందులు పడుతున్న వేళ వచ్చిన ఈ బూస్టింగ్ కానీ జరిగిన ప్రచారం కానీ రూపాయలలో లెక్క కడితే కచ్చితంగా వంద కోట్ల పై మాటే అంటున్నారు. అంటే పార్టీ ఖజానా నుంచి వంద కోట్లు తీసి పబ్లిసిటీ చేయించుకుంటే వచ్చే పబ్లిసిటీ ఫ్రీగానే వచ్చేసింది అన్న మాట. ఈ ప్రచారం అంతా మీ డియానే మోసింది. భారీగా చేసింది. అది మెయిన్ స్ట్రీమ్ మీడియానా లేక సోషల్ మీడియానా లేక డిజిటల్ ఫ్లాట్ ఫారం నా అన్నది పక్కన పెడితే ఒక్క మావిగన్ తో వైసీపీ అచ్చంగా ఉచిత ప్రచారాన్ని వందల కోట్ల దాకా పొందేసింది. ఇందులో జనాలదే తొంబై శాతం పాత్ర అయితే వైసీపీ నుంచి మావిగాన్ ని సమర్థించుకుంటూ చేసిన ప్రచారం కేవలం పది శాతం మాత్రమే. అంటే ఇంతలా ఇది ప్రచారం అవు తుందని బహుశా వైసీపీ కూడా ఊహించి ఉండదు ఏది ఏమైనా వైసీపీకి ఈ సమయంలో అయితే ఇది బాగా జనంలో ఫోకస్ అయ్యేలా చేసింది మరి ఇది పాజిటివ్ గానా నెగిటివ్ గానా అన్నది పక్కన పెడితే ఒక రాజకీయ పార్టీకి కావాల్సినంత ప్రచారం అయితే దక్కింది. ఆ విధంగా వైసీపీ లక్కీ అనే అంటున్నారు.

# గ్లోబల్ క్యాపిటల్ గా విశాఖ..

## ఏపీకి 11,056 కోట్లు.. ఇదీ బాబు మార్క్ పరిపాలన.. సంపద..



**విజయవాడ,తెలంగాణ దిశ :** ఒక ఎకో సిస్టం డెవలప్ కావాలంటే అక్కడ అనుకూల పరిస్థితులు సృష్టించాలి. అవి సృష్టించాలంటే అక్కడి నాయకత్వానికి దూర దృష్టి ఉండాలి. అలాంటి దూర దృష్టి ఉన్న నాయకుడు అనుకూ లమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగలడు. దానికోసం అవకాశాలను సృష్టించగలడు. అంతిమంగా ఆ ప్రాంతాలను గొప్పగా వృద్ధి చేయించగలడు. అలాంటి నాయకుడే ఇప్పుడు ఏపీకి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన దార్శనికత వల్ల ఏపీ కథ మొత్తం మారిపోయింది.ఏ ప్రభుత్వానికైనా ఆదాయం అత్యంత అవసరం. ఎందుకంటే ఆదాయం ఉంటేనే అభివృద్ధి పనులు చేయడానికి సాధ్యమవుతుంది. సంక్షేమ పథకాలు అమలు చేయడానికి వీలవుతుంది. ఆదాయం రావాలంటే ప్రజల్లో నమ్మకం పెరగాలి. కొనుగోలు శక్తి పెరగాలి. అప్పుడే ఆర్థిక వృద్ధి.. అభివృద్ధి సాధ్యమవుతుంది.. ఏపీ రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది.. ముఖ్యంగా 2019 నుంచి 2024 వరకు ఏపీ రాష్ట్రంలో అభివృద్ధి అంతంత మాత్రమే ఉండేది. అప్పులు మాత్రం దారుణంగా ఉండేది. ఈ క్రమంలో నాశనమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నాలు మొదలుపెట్టారు. తన అనుభవాన్ని మొత్తం రంగరించారు. ఫలితంగా ఏపీ రాష్ట్ర అభివృద్ధి బాట పట్టింది.ఏపీ రాష్ట్రానికి సంబంధించి రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయాన్ని పరిశీలనకు తీసుకుంటే.. గత ఆర్థిక సంవత్సరం అద్భుతమైన వృద్ధి కనిపించింది. అంతకుముందు ఏడాదితో పోల్చి చూస్తే ఇది ఏకంగా 25% ఎక్కువ. బడ్జెట్ అంచనాలను దాదాపు 98.4% సాధించింది. 2024-2025లో 8, 847 కోట్లుగా ఉన్న ఆదాయం.. 2025-26 లో 11,056 కోట్లకు చేరుకుంది. డిజిటల్ విధానం, పరిపాలన సంస్కరణల వల్ల రిజిస్ట్రేషన్ల ఆదాయంలో పెరుగుదల కనిపించింది.. ఈ స్థాయిలో ఆదాయం సాధించడం అంటే మామూలు విషయం కాదు.. పైగా ఇంతటి వృద్ధి అన్ని రకాల వసతులు ఉన్న రాష్ట్రాల్లో కూడా సాధ్యం కాలేదు.

కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టడం.. రాజధాని నగరంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతూ ఉండడం.. ప్రభుత్వపరంగా సానుకూల నిర్ణయాలు కనిపిస్తూ ఉండడంతో.. ఏపీ రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం అమాంతం దూసుకుపోయింది.. ఇదే జోరు గనుక కొనసాగితే వచ్చే రోజుల్లో కూడా ఆదాయం మరింత పెరుగుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు“ఆంధ్రప్రదేశ్లో సానుకూల వాతావరణం కనిపిస్తోంది. ఒకప్పటి మాదిరిగా ఒత్తిడి లేదు. అన్ని అనుమతులు త్వరగానే వస్తున్నాయి. భూమి కేటాయింపులు కూడా జరిగిపోతున్నాయి..

ప్రభుత్వం రంగంలోకి దిగి అన్ని రకాల అనుమతులు త్వరగానే లభించేలా చేస్తుంది. ముఖ్యంగా డిజిటల్ విధానంలో భూ వ్యవహారాలు సాగుతు న్నాయి. దీనివల్ల ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోతున్నాయి. ఇవి మార్పునకు సంకేతంగా కనిపిస్తున్నాయని” భూములు కొనుగోలు చేస్తున్న వారు అంటున్నారు.

**గ్లోబల్ క్యాపిటల్ గా విశాఖ**

విశాఖపట్నం ప్రాంతాన్ని పర్యాటకంగానే ఇప్పటిదాకా చూశారు. అయితే ఆ నగరంలో మరో కోణాన్ని చూశారు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు. అందువల్లే ఈ ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఆయన శ్రీకారం చుట్టారు. 2014 నుంచి 2019 వరకు విశాఖపట్నంలో విస్తృతంగా రోడ్లను నిర్మించారు. ఐటీ కార్యకలాపాలకు విశాఖపట్నం అనుకూలంగా ఉంటుందని కార్పొరేట్ కంపెనీలకు సంకేతాలు పంపించారు. దీంతో మనదేశంలో పేరుపొందిన కంపెనీలు శాఖలను ఏర్పాటు చేశాయి. 2019లో ఏపీలో ప్రభుత్వం మారిన తర్వాత ఐటీ కార్యకలాపాలు మందగించాయి.మళ్లీ ఇప్పుడు ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నం రూపు రేఖలు మారిపోతున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా ఐటీ కార్యకలాపాలు మొదలయ్యాయి. ఇప్పటికాలానికి అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారంగా పనిచేసే డేటా సెంటర్లు కూడా విశాఖపట్నంలో ఏర్పాటు కాబోతున్నాయి. దీనికి తోడు క్లౌడ్ కంప్యూటింగ్ విభాగంలో కూడా విశాఖపట్నం అగ్రగామిగా వెలుగొందడానికి అడుగులు వేస్తోంది. విశాఖపట్నంలో మౌలిక వసతులు పెరిగిపోవడం.. భూములు ఇవ్వడానికి రైతులు ముందుకు రావడంతో అక్కడ పారిశ్రామిక అభివృద్ధి పరుగులు పెడుతోంది..చంద్రబాబు విశాఖపట్నం గ్లోబల్ క్యాపిటల్ గా మార్చడానికి అడుగులు వేస్తున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హైదరాబాద్ నగరంలో ఐటి అభివృద్ధికి చంద్రబాబు తీవ్రంగా కృషి చేశారు. ఇప్పుడు ఏపీలో ముఖ్యంగా విశాఖపట్నంలో ఐటీ ఆధారిత కార్యకలాపాలు సాగడానికి చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. విశాఖపట్నం కి గ్లోబల్ గుర్తింపు తీసుకురావడానికి ఆ మధ్య జరిగిన ప్రపంచం పెట్టుబడిదారుల సదస్సులను ఉపయోగించుకున్నారు. ఈ క్రమంలోనే విశాఖపట్నంలో గూగుల్ వంటి సంస్థలు తమ కార్యకలాపాలను వేగవంతం చేయడానికి అనుకూల పరిస్థితులు కల్పించారు. కేంద్రంలో ఎలాగూ సపోర్ట్ ఉంది కాబట్టి.. చంద్రబాబు గూగుల్ ప్రతినిధులతో మంతనాలు జరపడం ఈజీ అయిపోయింది.ఐటీ మంత్రిగా నారా లోకేష్ తెరమందు ప్రయత్నాలు మొత్తం చేశారు.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను సరళీకృతం చేశారు. ప్రపంచ పెట్టుబడిదారులకు గుమ్మంగా విశాఖపట్నం ఎందుకు ఉంటుందో పదేపదే వివరించే ప్రయత్నం చేశారు. దీనికి తోడు భూముల కేటాయింపు నుంచి మొదలుపెడితే అనుమతుల వరకు ప్రతి విషయంలోనూ ఆయన చొరవ తీసుకున్నారు. అందువల్లే గూగుల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చింది. గూగుల్ సంస్థ రావడంతో.. రిలయన్స్.. అదాని.. మిట్టల్ వంటి సంస్థలు కూడా వచ్చేశాయి. ఇవన్నీ కూడా ఒక విశాఖపట్నం నగరంలోనే దాదాపు మూడు లక్షల కోట్లకు మించి పెట్టుబడులు పెడుతున్నాయి. దీనిని బట్టి విశాఖపట్నం నగరానికి భవిష్యత్తు కాలంలో ఏస్థాయిలో డిమాండ్ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.. ఒక బిజినెస్ ఏర్పాటు కావాలంటే దానికి అనుకూల పరిస్థితులు ఉండాలి. ఆ పరిస్థితులను చంద్రబాబు కల్పించారు కాబట్టి.. విశాఖపట్నం గ్లోబల్ కాపిటల్ గా మారబోతోంది.

# కొంప ముంచుతున్న కృత్రిమ కొరత




**కాకినాడ,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్ కొరత ప్రజలను ఇబ్బంది పెడుతోంది. విపక్షైసీపీఆయకులునిపై నిరసనలు తెలుపుతున్నారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఏపీలో ఈ పరిస్థితి నెలకొందని మాజీ సీఎం జగన్ విమర్శించారు. పొరుగున ఉన్న కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎలాంటి కొరత లేదని కూటమి అధికారంలో ఉన్న ఏపీలో మాత్రం ప్రజలకు పెట్రోల్,డీజిల్ దొరకడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. అయితే సమస్యకు ప్రధాన కారణాలు పానిక్ కొనుగోళ్లు, సరఫరా ఆలస్యాలు, పరిశ్రమల డిమాండ్ మార్పులు అని అధికారులు చెబుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 4,500కి పైగా పెట్రోల్ బంకుల్లో 10?70 శాతం మూతపడ్డాయి. కర్నూలు, నంద్యాల్, గోదావరి, విశాఖలో నో స్టాక్ బోర్డులు కనిపించాయి. రోజువారీ 6,330 కిలో లీటర్ల పెట్రోల్, 9 వేల కిలో లీటర్ల డీజిల్ అమ్మకాలకు 50 శాతం అధిక డిమాండ్ ఏర్పడటంతో సంక్షోభం తీవ్రమైంది.దొరకదనే కారణం తో చాలా మంది అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు.పానిక్ భయంతో అనవసర కొనుగోళ్లు పెరగడం కొరతకు ప్రధాన కారణం. సాధారణ అమ్మకాలకు రెట్టింపు డిమాండ్ వచ్చింది. పారిశ్రామికులు అధిక ధరల కారణంగా రిటైల్ డీజిల్‌కు మారారు,వ్యవసాయ రంగంలో కూడా డిమాండ్ పెరిగింది. యుద్ధాలు, ఆయిల్ కంపెనీల రెండు రోజుల ఆలస్య సరఫరా, క్రెడిట్‌కు బదులు క్యాష్ డిమాండ్ కృత్రిమ కొరతను మరింత పెంచాయి. సీఎం చంద్రబాబు పరిస్థితిపై సమీక్షలు నిర్వహించారు. అధిక సరఫరా కోరారు. మంత్రి నాదెండ్ల మనోహర్ కొరత లేదని, పోయోకపోతే డీలర్లపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రైవేటు సంస్థల సరఫరా ఆగిపోవడంపై కూడా చర్చించారు.పానిక్ కొనుగోళ్లు తగ్గిస్తే సమస్య త్వరగా సద్దుమణుగుతుంది. ఆయిల్ కంపెనీలు సరఫరాను మెరుగుపర చాలి, పరిశ్రమలకు ప్రత్యేక సరఫరా ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం డీలర్లను పరిగణనలోకి తీసుకుని, పారదర్శకత పెంచాలి.

**పొలిటికల్ మైలేజ్ కోసం వైసీపీ:** ప్రజా సమస్యల పట్ల పోరాడాల్సిన అవసరం ప్రతిపక్ష పార్టీకి ఉంటుంది. ఎందుకంటే ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎండగట్టాల్సిన బాధ్యత కూడా ప్రతిపక్ష పార్టీ మీద ఉంటుంది. కానీ ఏపీలో ఇందుకు విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. 2024 ఎన్నికల్లో అక్కడ కూటమి జోరు ముందు వైసిపి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. ప్రతిపక్ష హోదా కోసం అడుక్కోవలసిన పరిస్థితి ఆ పార్టీకి ఏర్పడింది.. ఏపీలో కూటమి ప్రభు త్వానికి సమాంతరంగా మరో పార్టీ లేదు కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ అక్కడ తుడిచి పెట్టుకుని పోయింది కాబట్టి.. వైసిపి నే అనధికారికంగా ప్రతిపక్ష హోదాలో ఉంది. ఆ పార్టీ అధ్యక్షుడిగా జగన్మోహన్ రెడ్డి ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆ మధ్య రైతుల సమస్యల మీద ధర్నాలు చేశారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక అనధికారిక ప్రతిపక్ష నాయకుడిగా అది ఆయనకులభించిన గౌరవం. ఆయన ఆ పని చేయాలి కూడా.. కాకపోతే ప్రజా సమస్యలపై పోరాడుతున్నామని చెప్పి ప్రభుత్వంపై అడ్డగోలుగా విమర్శలు చేస్తే జనం అసలు సహించ రు.ప్రస్తుతం మధ్య ఆసియా ప్రాంతంలో యుద్ధం కొనసాగుతోం ది. ఇప్పటికీ ఇరాన్ హార్మోజ్ జలసంధి విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఆ జల సంధి మీదుగా సరుకు రవాణా కావడం లేదు.

# సొంత నియోజకవర్గాలపై దృష్టి

**విజయవాడ,తెలంగాణ దిశ :** ఎన్నికలకు రెండున్నర సంవత్సరాలకు పైగా సమయం ఉంది. పైగా వారంతా సిట్టింగ్ ఎమ్మెల్యేలే. అయినప్పటికీ వచ్చే ఎన్ని కలపై ఇప్పటి నుంచే కొందరు ఎమ్మెల్యేలు దృష్టి పెట్టారు. గత ఎన్నికల్లో తమ సొంత ప్రాంతాలను కాదని వేరే ప్రాంతాలకు వెళ్లి వేరే నియోజకవ ర్గాలకు వెళ్లి పోటీ చేశారు. దీంతో ఇప్పుడు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో.. వచ్చే ఎన్నికల్లో కూడా పోటీ చేస్తే తమ పరిస్థితి ఏమిటి అన్నది కొంతమంది ఎమ్మెల్యేలకు దిగులు పట్టుకుంది. ఇది వాస్తవం కూడా. గత ఎన్నికల్లో అంటే కూటమి ప్రభావం ఉంది. వైసీపీపై ప్రజల్లో వ్యతిరేకత కూడా ఉంది. కాబట్టి ఎవరు పోటీ చేశారు.. ఎవరు నిలబడ్డారు.. అన్నది కూడా కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో ఓటర్లు గమనించలేదు. కేవలం పార్టీ గుర్తులు, పార్టీ అధినేతలను చూసి వారు ఓటేశారు. కానీ వచ్చే ఎన్నికల నాటికి ఈ పరిస్థితి రిపీట్ అవుతుందా అంటే కష్టం. ఎందుకంటే ఐదు సంవత్సరాల పరిపాలన కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో ప్రభావం చూపిస్తుంది. ఎంతో కొంత వ్యతిరేకత ఏ ప్రభుత్వం పైన అయినా ఉంటుంది. దీనికి చంద్రబాబు మాత్రం అతీతులు కారు. గత 2019 ఎన్నికల్లో ఓడిపోయిన విషయం గుర్తుండే ఉంటుంది కదా. ఈ నేపథ్యంలో ఇప్పుడు చాలామంది ఎ మ్మెల్యేలు తమ తమ సొంత నియోజకవర్గాలపై దృష్టి పెట్టారు. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఒకవైపు పనులు చేస్తూనే.. ఎందుకైనా మంచిది అని తమ సొంత నియోజకవర్గాలపై ఒక అడుగు వేశారు. ఇటువంటి వారిలో మాజీ మంత్రులు ఉన్నారు. సీనియర్ నాయకులు కూడా ఉన్నారు. వీరంతా తరచుగా తమ తమ సొంత నియోజకవర్గంలో పర్యటించడంతోపాటు అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా తమ అనుచరుల ద్వారా తెలుసుకుంటు న్నారు.

స్థానిక ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతను వీరు నిరంతరం తెలు సుకునే ప్రయత్నంలో ఉన్నారు. తద్వారా వచ్చే ఎన్నికల్లో తమ సొంత నియోజక వర్గంలో పోటీ చేస్తే తమ గ్రాఫ్ ఏ విధంగా ఉంటుందన్న విషయాన్ని ఇప్పటినుంచి లెక్కలు కట్టుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఈ జాబితాలో మాజీ మంత్రి ప్రస్తుతం ఎమ్మెల్యే కళా వెంకట్రావుతో పాటు సీనియర్ నాయకులు, జూనియర్ ఎమ్మెల్యేలు ఇలా అనేకమంది ఉన్నారు. వీరందరి లక్ష్యం.. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించటం. అయితే తమది కానీ నియోజకవర్గంలో మళ్లీ పోటీ చేస్తే వ్యతిరేకత మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

ఇది తమకు మైనస్ గా మారుతుందని భావిస్తున్నారు. అందుకే ఇప్పుడు తమ తమ సొంత నియోజకవర్గాలకు వెళ్లి పోటీ చేసి మరోసారి గెలుపు గుర్రం ఎక్కి దిశగా ఆలోచన చేస్తున్నారు. అప్పుడు ఎంత వ్యతిరేక ప్రభావం ఉన్నప్పటికీ.. సొంత నియోజకవర్గంలో సొంత అనుచరులు సొంత సామాజిక వర్గం తమకు సానుకూలంగా వ్యవహరించే అవకాశం ఉంటుందని నాయకులు అంచనా వేస్తున్నారు. మరి దీనికి ఎటువంటి పరిస్థితులు వస్తాయి.. పార్టీ అధినేత చంద్రబాబు ఏ విధంగా నిర్ణయం తీసుకుంటారు అనేది చూడాలి.

# యాక్షన్ మోడ్ లోకి కేటీఆర్...



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** రంగంలోకి కేటీఆర్.. ఫస్ట్ స్టెప్‌లోనే సంచలన నిర్ణయం! బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌కు.. 'సంపూర్ణ బాధ్యతలు' అప్పగిస్తున్నట్టు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించిన 24 గంటల్లోనే కేటీఆర్ రంగంలోకి దిగిపోయారు. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌కు.. 'సంపూర్ణ బాధ్యతలు' అప్పగిస్తున్నట్టు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించిన 24 గంటల్లోనే కేటీఆర్ రంగంలోకి దిగిపోయారు. రాష్ట్ర స్థాయి కమిటీని అలానేఉంచి.. జిల్లా, మండల స్థాయి కమిటీలను వెంటనే రద్దు చేశారు. ఇదేసమయంలో తన విచక్షణ మేరకు కీలక నేతలను ఎంపిక చేసి బాధ్యతలు అప్పగించారు. ఈక్రమంలో తొలిఅడుగుగా.. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)పై కేటీఆర్ దృష్టి పెట్టారు. దీనిలో జరిగే అవకతవకలను గుర్తించే బాధ్యతను మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్‌కు అప్పగించారు.హైదరాబాద్, సికింద్రాబాద్‌లో చేపట్టిన సర్ ప్రక్రియలో అధికార పార్టీ కాంగ్రెస్, బీజేపీలు చేతులు కలిపే ప్రమాదం ఉందని.. బీఆర్ ఎస్ అనుకూల ఓట్లను తొలగించే అవకాశం ఉందని కేటీఆర్ అంచనా వేశారు. ఈ క్రమంలో నకిలీ ఓట్లు, దొంగ ఓట్లను గుర్తించడం తోపాటు.. బీఆర్ ఎస్ అనుకూల ఓటర్ల పేర్లను జాబితాల నుంచి తొలగించకుండా చూడాలని తలసానికి కేటీఆర్ సూచించారు.

దీనికి సంబంధించి పార్టీ తరఫున కార్యకర్తలను నియమించుకుని పర్యవేక్షించే అవకాశం ఆయనకు కల్పించారు. ఏ ఒక్క బీఆర్ ఎస్ సానుకూల ఓటు కూడా పోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు.గత ఏడాది జరిగిన.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికలో బీఆర్ ఎస్ అనుకూల ఓట్లను తొలగిం చారని.. అందుకే తాము నష్టపోయామని చెప్పారు. ఈ నేపథ్యంలో గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని సర్ ప్రక్రియను అత్యంత నిశితంగా పరిశీలించాల ని సూచించారు.

అదేవిధంగా రాబోయే ఎన్నికలపైనా కేటీఆర్ ముందస్తుగానే సమీక్షలు నిర్వహించారు. ఏయే నియోజకవర్గాల్లో ఏమేరకు సానుకూలత ఉందన్న విషయాన్ని ఆరా తీశారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకువె ళ్లాలని ఆయన సూచించారు. ప్రజల మధ్య ఉండే నాయకులే గుర్తింపు ఉంటుందని తేల్చేశారు.

తన సోదరి కవిత రాజకీయాలు.. ఆమె పెట్టుకున్న టీఆర్ ఎస్ పార్టీపైనా కేటీఆర్ నర్మగర్భంగా మాట్లాడారు. కొత్త పార్టీ అని పిలుస్తూ.. “కొత్త పార్టీలపై ఎవరూ స్పందించొద్దు. సమయం, సందర్భం చూసుకుని కేసీఆర్‌సర్ స్పందిస్తారు. అప్పటి వరకు ఓపికగా ఉండండి. ఎన్ని పార్టీలు వచ్చినా.. కేసీఆర్ నాయకత్వాన్నే ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విషయంలో రెచ్చిగొట్టే వ్యాఖ్యల విషయంలో మీరు అప్రమత్తంగా ఉండండి“ అని నాయకులకు తేల్చి చెప్పారు. త్వరలోనే జిల్లాలు, మండలాల వారీగా కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు.

# సొంత ఇమేజ్ పై దివ్యదృష్టి...

**కాకినాడ,తెలంగాణ దిశ :**రాజకీయాల్లో వారసత్వాలకు కొదవలేదు. అది పురుషులైనా మహిళలైనా ఇటీవల కాలంలో రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ పొలిటికల్ కెరీర్ను ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి వారిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని తుని నియోజకవర్గం ఎమ్మెల్యే కీలకమని చెప్పాలి. గత ఎన్నికల్లో తుని నియోజకవర్గ నుంచి మాజీ మంత్రి సీనియర్ మోస్ట్ నాయకుడు యనమల రామకృష్ణుడి కుమార్తె యనమల దివ్య పోటీ చేశారు.. విజయం కూడా దక్కించుకున్నారు. నిజానికి వైసీపీ ఇక్కడ బలంగా ఉంది. స్థానికంగా కూడా వివాదరహితంగా వైసిపి గత ఎన్నికల సమయంలో వ్యవహరించింది. రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ తునిలో వైసీపీ విజయం సాధిస్తుందని చాలామంది అంచనా వేశారు. కానీ దీనికి భిన్నంగా తుని పొలిటికల్ తెరపై తొలిసారి యనమల రామకృష్ణుడి కుమార్తె దివ్య విజయం సాధించారు. పైగా ఆ సమయంలో సొంత కుటుంబంలోనే రెండు వర్గాలుగా ఏర్పడిన పరిస్థితి ఉంది, యనమల రామకృష్ణుడు సోదరుడు యనమల కృష్ణుడు వైసీపీకి అనుకూలంగా వ్యవహరించారు. టిడిపి ఓటు బ్యాంకు చీల్చే ప్రయత్నం చేశారని పెద్ద ఎత్తున చర్చ కూడా సాగింది. యనమల దివ్య ఘన విజయం దక్కించుకున్నారు. నియోజకవర్గంలో ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. ఇప్పుడు రెండు సంవత్సరాలు గడిచిపోయిన తర్వాత మరి ఆమె పరిస్థితి ఏ విధంగా ఉంది.. నియోజకవర్గం అభివృద్ధి.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల తీరు ప్రజలకు అందుతున్న లబ్ధి వంటివి ఏ మేరకు దివ్యకు పేరు తీసుకు వస్తున్నాయి.. అనేది చూస్తే సానుకూల పరిణామాలే కనిపిస్తున్నాయని స్థానిక రాజకీయ నాయకులు చెబుతున్నారు.గత ఎన్నికల వరకు యనమల రామకృష్ణుడి పేరుతోనూ యనమల కుటుంబం పేరుతో రాజకీయాలు చేసిన దివ్య ఇప్పుడు సొంతంగానే తన ఇమేజ్‌ను పెంచుకునే ప్రయత్నంలో ఉన్నారు. దీనికి తోడు వైసిపి తరఫున కార్యక్రమాలు చేసేందుకు పెద్దగా ఆసక్తి కనిపించని పరిస్థితి ఉంది.

ఇది దివ్యకు మరింతగా కలిసి వచ్చింది. వ్యక్తిగతంగా ఉన్నత విద్యావంతురాలు అయిన దివ్య సమస్యలను పరిష్కరించే విషయంలోనూ అధికారులను ముందుకు నడిపించే విషయంలోనూ చాలా విజ్ఞతతో వ్యవహరిస్తున్నారు. ఆమె వేస్తున్న అడుగులు మంచి ఫలితాన్ని అందిస్తున్నాయి. ఎక్కడ ఎమ్మెల్యే పై వ్యతిరేకత కనిపించడం లేదు. సొంత పార్టీలోనూ కలివిడితనం స్పష్టంగా ఉంది. అయితే క్షేత్రస్థాయిలో కార్యకర్తలను కలుపుకుని వెళ్లే విషయంలో ఎమ్మెల్యే మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పార్టీ తరఫున కార్యక్రమాలు నిర్వహించాలి. నియోజకవర్గంలో అభివృద్ధి విషయాన్ని పరిశీలిస్తున్నప్పటికీ వ్యక్తిగత అంశాల విషయంలో కార్యకర్తల నుంచి వస్తున్న విజ్ఞాపనలను కూడా ఆమె పరిశీలనలోకి తీసుకుంటే వచ్చే ఎన్నికల్లో వరుసగా విజయం సాధించేందుకు అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# జనగామ మున్సిపల్ కౌన్సిల్‌లో ఉద్రిక్తత..!

**జనగామ,తెలంగాణ దిశ :** జనగామలో శుక్రవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఉద్రిక్తంగా మారింది. మున్సిపల్ వైస్ చైర్మన్ భూష పర్వతా లుకు వేదికపై కుర్చీ ఇవ్వలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు నిరసనకు దిగారు. ఈ సమావేశం ప్రారంభమైన వెంటనే వైస్ చైర్మన్‌కు ప్రోటోకాల్ ప్రకారం స్థానం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది బీఆర్ఎస్ నేతలు స్వయంగా కుర్చీ తీసుకువచ్చి వైస్ చైర్మన్‌ను కూర్చోబెట్టడం పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చింది. వివాదం మరింత పెరగడంతో పోలీసులు జోక్యం చేసుకు న్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్ ఆదేశాల మేరకు వేదికపై కూర్చున్న వైస్ చైర్మన్‌ను పోలీసులు కిందకు దించారు. ఈ చర్యతో బీఆర్ఎస్ నాయకులు మరింత అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కడమంచి బాలమణి ఈ వివాదంపై స్పందించా రు. ఈ వేదికపై కూర్చోవడానికి ప్రత్యేక హక్కు లేదా నిబంధన లేమీ లేవని, కమిషనర్ మార్గదర్శకాల ప్రకారమే సమావేశం నిర్వహించామని తెలిపారు. ఈ ఘటనలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు. ఈ వివరణతో సంతృప్తి చెందని బీఆర్ఎస్ నాయకులు వేదిక ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.

# 18 నెలల బాలుడికి లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో అరుదైనలివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ జరిగింది. గ్లైకోజెన్ స్టోరేజ్ సమస్యతో బాధపడుతున్న 18 నెలలబాలుడికి లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను ఉ స్మానియా వైద్యులు విజయ వంతంగా పూర్తి చేశారు. 10 కిలోల బరువున్న బాబుకి లివర్ మార్పిడి చేశారు. తండ్రి లివర్ నుంచి కొంత భాగాన్ని సేకరించి చిన్నారికి అమర్చారు. 14 గంటల పాటు క్లిష్ట శస్త్రచికిత్స కొనసాగింది. శస్త్రచికిత్స అనంతరం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం కింద పూర్తిగా ఉచితంగా డాక్టర్లు చికిత్స అందజేశారు. దేశంలో ప్రభుత్వ రంగంలో ఇలాంటి శస్త్రచికిత్సలు అత్యంత అరుదని డాక్టర్లుచెప్పారు.

# నష్టాలతో ప్రారంభమైన మార్కెట్లు రూపాయి విలువ 95.07కు చేరిక

న్యూఢిల్లీ, : దేశీయ మార్కెట్లుభారీ నష్టాల్లో ప్రారంభమయ్యాయి. ఇరాన్ ఓడరేవులపై అమెరికా దిగ్బంధనం కొనసాగుతుండటంతో చమురు ధరలు భగ్గమంటున్నాయి. దాంతో మన సూచీలపై బేర్ పట్టు బిగించింది. దాంతో ట్రేడింగ్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 1000 పాయింట్ల వరకు నష్టపోయింది. ఉదయం సెన్సెక్స్ 868 పాయింట్లు పతనమై, 76,623 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 278 పాయింట్లు క్షీణించి, 23,899 వద్ద కదలాడుతోంది. నిఫ్టీ సూచీలో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, కోల్ ఇండియా, ఓఎన్‌జీసీ షేర్లు లాభాల్లో ఉండగా.. ఎటర్నల్, శ్రీరామ్ ఫైనాన్స్, అల్ట్రా టెక్ సిమెంట్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఎంఅండ్ఎం షేర్లు నష్టాల్లో ఉన్నాయి. అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ అంతకంతకూ క్షీణిస్తోంది.

# మారణహోమంలో కాసుల వేట..?




వాషింగ్టన్: దేశాల మధ్య యుద్ధం జరిగి... వేలమంది ప్రాణాలు కోల్పో తుంటే... వాటి ఆధారంగా లాభాలు గడిస్తున్న దారుణ పరిస్థితికి వైట్ హౌస్ ఆధారం కావడం ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. యుద్ధం జరిగితే కొందరికి లాభం. వ్యాపారవేత్తే దేశాధ్యక్షుడు అయితే 'నాకేంటి?' అని అలోచించకుండా ఉంటాడా? ఇరాన్ – ఇజ్రాయిల్, అమెరికా యుద్ధంలో ఇప్పుడిదే తీవ్ర చర్చగా మారింది. ఈ యుద్ధ సమాచారంతో ఇజ్రాయిల్, అమెరికాకు చెందిన అనేక కార్పొరేట్ కంపెనీలు వేలకోట్ల ఇన్సైడర్ ట్రేడింగ్ చేస్తున్నాయనే సమాచారం వెలుగుచూసింది. ఇరాన్పై ఆయా దేశాలు దాడులు చేయకముందు ఆ కంపెనీల షేర్ల ధరలు ఎంత ఉన్నాయి? ఇప్పుడెలా పెరిగాయి? అనే సమాచారాన్ని అంతర్జాతీయ మీడియా ప్రస్తావిస్తోంది. అందరి వేళ్లు వైట్హౌస్ వైపే చూపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్వతహాగా కార్పొరేట్ వ్యాపారి కావడంతో 'రహస్య యుద్ధ సమాచారం ఆధారంగా జరుగుతున్న ఇన్ సైడర్ ట్రేడింగ్పై ఆధారాలతోసహా అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2026 ఫిబ్రవరి 28న ఇరాన్ యుద్ధం ప్రారంభం ముందూ, తర్వాత కీలక రహస్య సమాచారం ద్వారా కొద్ది మంది స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టి భారీగా రాబడులను పెంచుకున్నారు.

ప్రభుత్వ విధాన నిర్ణయాలు బహిరంగం కావడానికి కొన్ని గంటల ముందే దానికి అనుగుణంగా ట్రేడింగ్ జరగడం వెనుక వైట్ హౌస్ నుంచి అందుతున్న ముందస్తు సమాచారమే కారణమనే అనుమానాలు బలపడుతున్నాయి. పశ్చిమాసియా యుద్ధ రహస్య సమాచారాన్ని ఉ పయోగించుకుని అమెరికాలోని కొందరు ట్రేడర్లు మార్కెట్లో దాదాపు 1.5 బిలియన్ల నుంచి 1.8 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.15 వేల కోట్లు) విలువైన అనుమానాస్పద లావాదేవీలు జరిపినట్టు అంచనా. ముఖ్యంగా మార్చి, ఏప్రిల్ నెలల్లో యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ ప్రకటనలు వెలువడటానికి కొన్ని నిమిషాల ముందే చమురు మార్కెట్లలో భారీ ఎత్తున బెట్టింగ్లు జరగడం, తద్వారా అజ్ఞాత వ్యక్తులు కోట్లాది రూపాయల లాభాలను ఆర్జించడం ఇన్సైడర్ ట్రేడింగ్ అనుమానాలను బలపరుస్తు న్నాయి. ప్రారంభంలో ఇన్సైడర్ ట్రేడింగ్ ఆరోపణలను కొట్టిపారేసిన వైట్ హౌస్ ఇప్పుడు స్వరం మార్చింది. సున్ని తమైన సమాచారంతో ముడి పడి ఉన్న ఫ్యూచర్స్ మార్కెట్లలో బెట్టింగ్లు కట్టవద్దని తన సిబ్బందిని హెచ్చరించింది.

**ఇవిగో సాక్ష్యాలు..:** ఈ ఏడాది జనవరిలో వెనిజులాలో అమెరికా సైనిక చర్యకు దిగడానికి ముందే పాలీమార్కెట్ వంటి ముందస్తు మార్కెట్లలో అనుమానాస్పద బెట్టింగ్లు కనిపించాయి. మార్చి మొదటి వారంలో ఇరాన్పై అమెరికా దాడి చేయబోతోందని అధికారికంగా తెలియడానికి కొన్ని గంటల ముందే కొందరు బెట్టింగ్లు కాశారు. కొద్దిమంది అజ్ఞాత ట్రేడర్లు ఏకంగా 1.2 మిలియన్ల లాభాన్ని పొందడం వెనుక ఇన్సైడర్ సమాచారం ఉందనే అనుమానం ఉంది. మార్చి 23 ఉదయం అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్ దాడుల నిలిపివేత గురించి ట్వీట్ చేసే కొద్ది నిమిషాల ముందే, మార్కెట్లో సుమారు 500 నుండి 830 మిలియన్ డాలర్ల విలువైన ఆయిల్ ఫ్యూచర్స్ చేతులు మారాయి. ప్రకటన రాగానే చమురు ధరలు ఒక్కసారిగా పడిపోవడంతో ఆ ముందస్తు ట్రేడర్లు ఊహించని లాభాలు పొందారు. ఇది చరిత్రలోనే అతిపెద్ద ఇన్సైడర్ ట్రేడింగ్ కేసు కావచ్చని చట్టసభ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికా ఇరాన్ మధ్య 15 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటించడానికి గంటల ముందు సుమారు 950 మిలియన్ డాలర్ల విలువైన చమురు బెట్టింగ్లు జరిగాయి. ప్రకటన తర్వాత చమురు ధరలు 15 శాతం పడిపోవడంతో ఆ ముందస్తు ట్రేడర్లు మళ్లీ భారీగా లాభపడ్డారు..

**ఇన్సైడ్ ట్రేడింగ్ అంటే...:** ప్రభుత్వ నిర్ణయాలు, యుద్ధ సంబంధిత గోప్య సమాచారం ముందుగానే తెలుసుకుని, ఆ సమాచారాన్ని ప్రజలకు వెల్లడించే ముందు స్టాక్ మార్కెట్లలో లావాదేవీలు చేయడాన్ని ఇన్సైడ్ ట్రేడింగ్ అంటారు. అమెరికాలో ఇది చట్ట విరుద్ధం. దీన్ని యుఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) పర్యవేక్షిస్తుంది. రహస్య ప్రభుత్వ సమాచారాన్ని ప్రభుత్వంలో ఉన్నవారు కార్పొరేట్ లాబీలకు ముందుగానే తెల పడంతో ఈ ఇన్సైడర్ ట్రేడింగ్ జరుగుతుంది. ఈ విషయం తెలియని సామాన్య ప్రజలు లక్షల కోట్లు నష్టపోతారు. ఆ సొమ్మంతా 'ఇన్సైడర్ల ఖాతాల్లోకి వెళ్లిపోతుంది.

**యుద్ధానికి ముందు...:** అమెరికా ఏ దేశంపైనైనా దాడులు చేయడం మొదలు పెట్టడానికంటే ముందు ఆ దేశ రక్షణ కంపెనీలైన లాకోద్ మార్టిన్, రైథియోన్ టెక్నాలజీస్ వంటి సంస్థల షేర్లు వేగంగా పెరుగు తుంటాయి. ఈ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టేది ప్రధానంగా అమెరికాలోని ప్రధాన రాజకీయపార్టీల నేతలే కావడం గమనార్హం !

**ఆయిల్ మార్కెట్లో...:** ఇరాన్తో ఉద్రిక్తతలు పెరిగే ముందు క్రూడ్ ఆయిల్ ఫ్యూచర్స్లో భారీ కొనుగోళ్లు నమోదయ్యాయి, యుద్ధ వార్తలు వెలువడిన వెంటనే ధరలు పెరగడంతో, ఈ లావాదేవీలు చేసినవారికి అనూహ్య లాభాలు వచ్చాయి. ఇన్సైడర్ ట్రేడింగ్ వల్లే ఇది సాధ్యమైందనే అనుమానాలకు అనేక ఆధారాలు లభించాయి.

**వీరే వారు ...:** అమెరికాలో కొంతమంది ఎంపీలు, ఉన్నతాధికారులు తమకు లభించే గోప్య సమాచారం ఆధారంగా స్టాక్స్ కొనుగోళు , అమ్మకాలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అమెరికా అధ్యక్షుడే పెద్ద వ్యాపారవేత్త కావడంతో ఆయన సంపద పెరుగుదల పైనా 'ఇన్ సైడర్' అనుమానాలు బలపడుతున్నాయి. ఇరాన్ అమెరికా ఉద్రిక్తతలు జియోపాలిటికల్ అంశమే కాదనీ, ఆర్థిక మార్కెట్లలో గోప్య లాభాల రాజకీయంగా కూడా మారుతున్నాయని నిరూపితమవుతున్నాయి.

**గతంలోనూ...:** ఇన్సైడ్ ట్రేడింగ్ కేసుల్లో గతంలో అమెరికాకు చెందిన కొన్ని కంపెనీలు, వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. అమెరికాలో అత్యంత పెద్ద ఇన్సైడ్ ట్రేడింగ్ కేసుల్లో రాజ్ రాజరత్నం కేసు ఒకటి. గల్లియన్ గ్రూప్ అనే వైట్ హౌస్ యుద్ధ సమాచారంతో సరదాగ గరుడుడు మార్కెట్లలో భారీ వ్యాపారం.. వేల కోట్లు ఆర్జిస్తున్న కంపెనీలు గతంలో కొన్ని కేసుల్లో నిందితులకు శిక్షలు అయినా తీరుమారని కార్పొరేట్లు హెడ్జ్ ఫండ్ ద్వారా రాజ్ రాజరత్నం గోప్య సమాచారం ఆధారంగా ట్రేడింగ్ చేశాడని ఆరోపణలు వచ్చాయి. టెక్నాలజీ కంపెనీల్లోని ఉన్నతాధికారుల నుంచి సమాచారం సేకరించినట్టు నిరూపితమవడంతో 2011లో కోర్టు అతన్ని దోషిగా తేల్చి 11 ఏళ్ల జైలుశిక్ష విధించింది. ఈ కేసు ద్వారా ఇన్సైడ్ సమాచారం ఆధారంగా భారీ లాభాలు పొందడం ఎలా జరుగుతుందో బాహ్య ప్రపంచానికి స్పష్టంగా తెలిసింది.

మరో కేసులో ప్రముఖ వ్యాపారవేత్త మార్తా స్టీవర్ట్ ఇమ్ క్లోన్ సిస్టమ్స్ కంపెనీ షేరు పడిపోతుందనే గోప్య సమాచారం ముందే తెలుసుకుని అమ్మేసింది. ఆ తర్వాత ఆమెపై కేసు నమోదు చేసి శిక్ష విధించారు. అమెరికా ఎంపీ క్రిస్ కొలిన్స్ ఒక బయోటెక్ కంపెనీ విఫలమవుతుందని ముందే తెలుసుకుని తన కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. వారు షేర్లు అమ్మి నష్టాన్ని తప్పించుకున్నారు.

**తాజాగా ...:** ఇరాన్ ఉద్రిక్తతల సమయంలో అమెరికాకు చెందిన ఆయిల్ ఫ్యూచర్స్, డిఫెన్స్ కంపెనీల షేర్లలో అసాధారణ పెరుగుదల కనిపించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుధ తయారీ సంస్థల్లో ఒకటైన లాక్హీడ్ మార్టిన్ కంపెనీ యుద్ధ ఉద్రిక్తతల సమయంలో షేర్ల ధరలు అనూహ్యంగా పెరుగుతుండటం గమనార్హం. వ్యాన్గార్డ్, బ్లాక్క్ వంటి ఇన్వెస్ట్మెంట్ ఫండ్స్ పబ్లిక్ కంపెనీ, మిస్సైల్స్, రాడార్ టెక్నాలజీ తయారీ సంస్థ అయిన రైథియన్ టెక్నాలజీస్ షేర్లు కూడా భారీగా పెరిగాయి. ఈ సంస్థలు అమెరికా రక్షణ శాఖతో పెద్ద పెద్ద కాంట్రాక్టులు చేస్తుంటాయి. మధ్యప్రాచ్య దేశాలకు సరఫరా పెరిగినప్పుడల్లా ఈ కంపెనీల లాభాలు అనూహ్యంగా పెరుగుతుండటం గమనార్హం !

**సహించం: వైట్ హౌస్:** వైట్ హౌస్ మొదట ఈ ఆరోపణలను ప ట్టించుకోకపోయినా ఏప్రిల్ నాటికి తన సిబ్బందికి అంతర్గత హెచ్చరికలు జారీ చేసింది. అత్యంత కచ్చితమైన సమయంలో జరుగుతున్న ఈ లావాదేవీలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయనీ, ఇలాంటి అక్రమ లాభార్జనను సహించబోమని అధికారులు హెచ్చరించారు. దీనిపై సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ కమిషన్ (ఎస్ఎస్), సిఎఫ్ టిసి వంటి నియంత్రణ సంస్థలు రంగంలోకి దిగి విచారణ జరపాలని అక్కడి చట్టసభ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజలపై పర్యావ'రణం'

# ఇది నేల కోతకు సంకేతం



మానవాళి అభివృద్ధిలో పర్యావరణానిది కీలకపాత్ర. అది ఎంత ఆరో గ్యంగా ఉంటే, మనం కూడా అంత ఆరోగ్యంగా ఉంటాం. మన చుట్టూ ఉన్న జీవ, నిర్జీవ అంశాలన్నింటినీ పర్యావరణం అంటారు. పర్యావరణ ఆరోగ్యం అనేది ప్రజారోగ్యంలోని అతిపెద్ద రంగాలలో ఒకటి. ఒక ప్రాంతంలోని భౌతిక, రసాయన, సాంస్కృతిక వాతావరణం, ఆ ప్రాంత పర్యావరణ ఆరోగ్యాన్ని సూచిస్తుంది. ఇది ఆ ప్రాంతంలోని కాలుష్య స్థాయి, జీవావరణ వైవిధ్యం, పరిశుభ్రమైన తాగునీరు లభ్యత, పారిశుధ్య పరిస్థితులు, వ్యవసాయ ఉత్పాదకత వంటి వాటిపై ఆధారపడి ఉంటుంది. పర్యావరణ సమస్యల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 1.6 కోట్లకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదించింది. అంతేకాక, వందకు పైగా అనారోగ్యాలు పర్యావరణ ఆరోగ్య సమస్యలతో నేరుగా ముడిపడి ఉన్నాయని కూడా ఆ నివేదిక పేర్కొంది.155 దేశాలు తమ పౌరులకు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే హక్కును కల్పించినప్పటికీ, భూమి, గాలి, నీరు, రసాయన కాలుష్యం వంటి "పర్యావరణ ప్రమాదాల" వల్ల 23 శాతం మరణాలు సంభవిస్తున్నాయి. పర్యావరణ మార్పులు ప్రజల జీవనోపాధికి, ఆహార భద్రతకు ముప్పు తెస్తున్నాయి. ప్రపంచంలోని అతిపెద్ద పర్యావరణ సమస్యలలో వాయు కాలుష్యం ఒకటి. దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 42 లక్షల నుంచి 70 లక్షల మంది మరణిస్తున్నట్టు అంచనా. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ప్రతి పది మందిలో తొమ్మిది మంది అధిక కాలుష్య కారకాలను కలిగి ఉన్న గాలిని పీల్చుకుంటున్నారు. నేడు ఢిల్లీ పరిస్థితి చూశాం. ప్రజలు ఇంట్లో కూడా మాస్కుతోనే జీవిస్తున్నారు. వీరిని కాపాడుకోవాల్సిన బాధ్యత పాలకులదే కదా. మరో ముఖ్యమైన సమస్య ఏమిటంటే, భూమిపై సముద్ర మట్టం సంవత్సరానికి సగటున 3.2 మి.మీ పెరుగుతోంది. ఈ శతాబ్దం చివరి నాటికి అది దాదాపు 0.7 మీటర్ల వరకు పెరిగే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పెరుగుదల వల్ల సముద్ర తీర ప్రాంతాలు ముంపునకు గురై, సుమారు 34 కోట్ల నుంచి 48 కోట్ల మంది సురక్షిత ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుంది. ప్రతి గంటకు 300 ఫుట్‌బాల్ మైదానాల పరిమాణంలో అడవులు నరికివేయబడుతున్నాయి. ఇలాగే కొనసాగితే, 2030 నాటికి ఇ ప్పుడున్న అడవులలో కేవలం పదిశాతం మాత్రమే మిగిలి ఉండవచ్చు. మహాస ముద్రాలు భూమి వాతావరణంలోకి విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్‌లో 30శాతం గ్రహిస్తాయి. అధిక కార్బన్ డయాక్సైడ్ వల్ల సముద్ర జలాలు ఆమ్లీకరణకు గురవుతున్నాయి. దీనివల్ల 2050 నాటికి పగడపు దిబ్బలు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యకరమైన నేలలో కనీసం 3 నుంచి 6శాతం సేంద్రీయ పదార్థం ఉంటుంది. కానీ ప్రప ంచంలో చాలా చోట్ల ఇది ఉండాల్సిన దాని కంటే చాలా తక్కువగా ఉ ంది. ఇది నేల కోతకు సంకేతం. మన దేశంలో పర్యావరణ పనితీరును మెరుగుపరచడానికి ప్రభుత్వానికి, పరిశ్రమలు, ప్రజలు కలిసి కృషి చేయాలి. ఈ పని కోసం అనేక కోణాల నుండి ప్రయత్నాలు అవసరం. పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రభుత్వం కొత్త నియమాలను రూపొందించాలి. ప్రస్తుతం ఉన్న చట్టాలను కచ్చితంగా అమలు చేయాలి. గాలి, నీటి కాలుష్యం, వ్యర్థ పదార్థాల నిర్వహణ, జీవవైవిధ్యం వంటి విషయాలకు సంబంధించిన నియమాలను మరింత పటిష్టం చేయాలి. పర్యావరణ పనితీరు సూచిక వంటి సంస్థల నుండి లభించిన డేటాను ఉపయోగించుకుని కాలుష్యానికి సంబంధించిన బలహీనమైన ప్రాంతాలను గుర్తించి, వాటికి తగిన పరిష్కారాలను కనుగొనాలి. శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి పునరుత్పాదక ఇంధన వనరుల వాడకాన్ని వేగవంతం చేయాలి. బొగ్గు వంటి ఇంధనాల వాడకాన్ని దశలవారీగా తగ్గించి, దాని స్థానంలో కాలుష్య రహిత సాంకేతికతను ప్రోత్సహించాలి. గాలి నాణ్యతను మెరుగుపరచడానికి 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలి. దీనిలో పారిశ్రామిక ఉద్గారాలను నియంత్రించడం, ప్రజా రవాణా, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం, వ్యవసాయ వ్యర్థాలను కాల్చడాన్ని నివారించడం వంటి చర్యలు ఉంటాయి. మురుగునీటి శు ద్ధి ప్లాంట్లను నిర్మించడం, వ్యవసాయంలో రసాయనాల వాడకాన్ని తగ్గించడం,చెరువులు, నదుల వంటి నీటి వనరులను కాపాడటం కూడా అవసరం. స్థానిక ప్రజలను పర్యావరణ పరిరక్షణలో భాగం చేయడం ద్వారా, ఈ ప్రయత్నాలు మరింత విజయవంతమవుతాయి.

# గుజరాత్ పోలీసుల అదుపులో మురుగన్ గ్యాంగ్..

## గ్యాంగ్ సమాచారంతో మూడు ఫెర్టిలిటీ సెంటర్లలో సోదాలు



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**చిన్నారుల అక్రమ రవాణా కేసులో మురుగన్ గ్యాంగ్‌ను గుజరాత్ పోలీసులు అరెస్ట్ చేశారు. మూడు ఫెర్టిలిటీ సెంటర్లకు ము రుగన్ గ్యాంగ్‌తో సంబంధాలు ఉన్నాయి. ఈ గ్యాంగ్ ఇచ్చిన సమాచారం మూడు ఫెర్టిలిటీ సెంటర్లలో గుజరాత్ పోలీసులు సోదాలు నిర్వహిం చారు. ఆదిలాబాద్‌లో గత ఏడాది వరకు ఇటుకల బట్టిలో పని చేసిన మురుగన్, కేవలం ఒక్క ఏడాదిలోనే చైల్డ్ ట్రాఫికింగ్‌లో కింగ్‌పిన్‌గా ఎదిగాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. గత ఏడాది చైతన్యపురి కేసులో మురుగన్ పేరు వెలుగులోకి వచ్చింది. గత ఏడాది మూడు నెలల పాటు జైల్లో ఉన్న అతడు జూలైలో విడుదలయ్యాడు. ఆపై దేశవ్యాప్తంగా చైల్డ్ ట్రాఫికింగ్ ముఠా నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నాడు. అతడి భార్య కృష్ణవేణి మరో గ్యాంగ్‌ను నడుపుతున్నట్టు గుజరాత్ పోలీసులు గుర్తించారు. ఈ మురుగన్ గ్యాంగ్ ఒక్క ఏడాదిలోనే 25 మంది చిన్నారులను విక్రయించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ప్రస్తుతం మురుగన్ గ్యాంగ్ సభ్యులు గుజరాత్ పోలీసుల అదుపులో ఉన్నారు. వారి విచారణలో మురుగన్ గ్యాంగ్‌కు మూడు ఫెర్టిలిటీ సెంటర్లతో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మురుగన్ గ్యాంగ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు వారిని గుజరాత్‌కు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఫెర్టిలిటీ సెంటర్ల ప్రమేయానికి సంబంధించి పూర్తి స్థాయిలో గుజరాత్ పోలీసులు విచారణ చేపట్టారు.

ఇదిలావుంటే హైదరాబాద్‌లోని ప్రముఖ నోవా ఐవీఎఫ్ ఫర్టిలిటీపై గుజరాత్ పోలీసులు తనిఖీలు చేశారని ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ విషయంపై నోవా సంస్థ నిర్వాహకులు క్లారిటీ ఇచ్చారు. చిన్నారుల అక్రమ రవాణా కేసులో మురుగన్ గ్యాంగ్‌కు.. తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తమ ఫర్టిలిటీ సెంటర్లపై గుజరాత్ పోలీసులు తనిఖీలు చేయలేదని వెల్లడించారు.

చట్టానికి అనుగుణంగా తాము క్లినిక్ సెంటర్లు నిర్వహిస్తున్నామని, క్లినికల్, ఎథికల్, లీగల్ ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. సోషల్ మీడియాలో తమ ఫర్టిలిటీ సెంటర్లపై అసత్యప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈఆరోపణలు పూర్తి అవా స్తవమని, ఎలాంటి ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు తమ సెంటర్లపై జరగలేదని వివరణ ఇచ్చారు. రోగులకు ఉత్తమసేవలు అందించడమే తమ లక్ష్య మని నోవా ఐవీఎఫ్ ఫర్టిలిటీ నిర్వాహకులు పేర్కొన్నారు.

# కుప్పం విమానాశ్రయానికి తొలగిని అడ్డంకులు..!

## - భూసేకరణపై పిటిషన్లు కొట్టివేసిన సుప్రీం



**చిత్తూరు,తెలంగాణ దిశ :** చిత్తూరు జిల్లాలో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కుప్పం విమా నాశ్రయ ప్రాజెక్టుకు పెద్ద ఊరట లభించింది. భూసేకరణపై కొనసా గుతున్న న్యాయపరమైన వివాదాలకు ముగింపు పలుకుతూ సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కుప్పం విమానాశ్రయం కోసం చేపట్టిన భూసేకరణను సవాల్ చేస్తూ దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో ముందుగా ఏపీ హై కోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థా నంస్పష్టం చేసింది. ఈప్రాజెక్టు కోసం సుమారు 150 ఎకరాల భూమిని సేకరించేందుకు చిత్తూరు జిల్లా కలెక్టర్ జారీ చేసిన నాలుగు నోటిఫికే షన్లు చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు తేల్చింది. భూమి అనుకూలతపై సరైన ఆధారాలు లేవంటూ చక్రపాణి రెడ్డి, ఇతరులు చేసిన వాదనలను కోర్టు తిరస్కరించింది. ఈ కేసుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఇతర అనుబంధ పిటిషన్లు కూడా ముగిసినట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ ప్రాజెక్టుకు ఉన్న న్యాయపరమైన అన్ని అడ్డంకులు పూర్తిగా తొలగిపోయాయి. ఈ తీర్పుతో కుప్పం విమానాశ్రయ పనులు త్వరలోనే వేగవంతం కానున్నాయి.

# సినిమా

## నవ్వించేందుకు మళ్లీ వస్తున్నారు



విశ్వక్‌సేన్ కథానాయకుడిగా తరుణ్‌భాస్కర్ దర్శకత్వంలో ఎనిమిదేండ్ల క్రితం వచ్చిన 'ఈ నగరానికి ఏమైంది' సినిమా ఎంతటి విజయాన్ని అందుకున్నదో తెలిసిందే. కల్ట్ కామెడీ మూవీగా ఆడియన్స్‌ని నుంచి కితాబులందుకున్న ఈ చిత్రానికి సీక్వెల్‌గా రాబోతున్న సినిమా 'ఈఎన్‌ఈ రిపీట్'. విశ్వక్‌సేన్, అభినవ్ గోమటం, వెంకటేశ్ కాకుమాను, శ్రీనాథ్ మాగంటి కలిసి నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి నిర్మాతలు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ థాయిలాండ్‌లో జరుగుతున్నది. నెలరోజుల పాటు ఈ షెడ్యూల్ సాగుతుందని మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన స్టిల్‌లో వింటేజ్ కన్వర్టిబుల్ కారులో హాయిగా కూర్చుని, ఎంతో ఉత్సాహం కనిపిస్తున్న విశ్వక్, అభినవ్ గోమటం, వెంకటేశ్ కాకుమానులను చూడొచ్చు. ఈ చిత్రానికి కెమెరా: ఏజే ఆరోల్, సంగీతం: వివేక్ సాగర్.

## సుకుమార్ రేంజ్‌లో.. పెద్ది స్పెషల్ సాంగ్!





టాలీవుడ్ యాక్షన్ డ్రామా పెద్ది సినిమాపై అంచనాలు రోజురోజుకూ ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇప్పటికే పెద్ది షాట్, పెహిల్వాన్ టీజర్, సాంగ్స్‌తో ప్రకంపనలు సృష్టించిన ఈ సినిమా, ఇప్పుడు ఒక హాట్ అప్‌డేట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. గత కొద్ది రోజులుగా ఇండస్ట్రీ వర్గాల్లో, సోషల్ మీడియాలో ఒకటే చర్చ.. పెద్ది సినిమాలో స్పెషల్ సాంగ్ చేసే ఆ లక్కీ బ్యూటీ ఎవరా అని..! ఈ ఒక్క పాట కోసం మేకర్స్ పడ్డ తర్జనభర్జనలు అన్నీ ఇన్నీ కావు. ముందుగా సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ పేరు వినిపించింది. ఆ తర్వాత బుట్టబొమ్మ పూజా హెగ్డే (ౡాశీశీయిఝ ఎవప్త్రసవ) రాబోతోందని టాక్ నడిచింది. ఆ తరువాత బాలీవుడ్ బ్యూటీ అయేషా ఖాన్ (ౡాఎవంష్త్రు ఖష్త్రుఅ), అందాల సుందరి మానస వారణాసి పేర్లు కూడా పరిశీలనలోకి వచ్చాయి. ప్రతి ఒక్కరికీ సుపరిచితమైన ఈ స్టార్ హీరోయిన్లందరినీ కాదని, మేకర్స్ ఇప్పుడు ఒక సెన్సేషనల్ ఛాయిస్‌ను ఎంచుకున్నారు. గోల్డెన్ లెగ్ గా పేరు తెచ్చుకున్న మలయాళ ముద్దుగుమ్మ సంయుక్త మీనన్ ఇప్పుడు పెద్ది స్పెషల్ సాంగ్‌లో తన గ్లామర్ పవర్ చూపించడానికి సిద్ధమైపోయింది. విరూపాక్ష, బింబిసార వంటి సినిమాలతో మెప్పించిన ఈ మలయాళ బ్యూటీ, మొదటిసారి ఇలాంటి పక్కా మాస్ నంబర్‌లో కనిపించబోతుండటం విశేషం. ఈ సినిమా రిలీజ్ డేట్ మార్చి నుంచి ఏప్రిల్‌కు, అక్కడి నుంచి జూన్‌కు మారుతూ వస్తున్నా, అవుట్‌పుట్ విషయంలో దర్శకుడు ఎక్కడా కాంప్రమైజ్ కావడం లేదు. సినిమా షూటింగ్ దాదాపు పూర్తయిపోయింది. కేవలం ఈ స్పెషల్ సాంగ్ మాత్రమే మిగిలి ఉంది. ఈ పాట కోసం హైదరాబాద్‌లో ఒక భారీ సెట్‌ను డిజైన్ చేశారట. కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన ఈ సెట్‌లో, సంయుక్త మీనన్ తన స్టెప్పులతో రచ్చ చేయబోతోంది. ఈ వారంలోనే ఈ పాట సెట్స్‌పైకి వెళ్లనుందని సమాచారం. ఆ వెంటనే ప్రమోషన్ల మీద ఫోకస్ పెట్టాలని చిత్ర యూనిట్ భావిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సన.. లెక్కల మాస్టర్ సుకుమార్ శిష్యుడన్న సంగతి మనకు తెలిసిందే. సుకుమార్ సినిమాల్లో 'ఊ అంటావా మావా' లేదా 'రింగ రింగ' వంటి పాటలు ఏ రేంజ్ లో హిట్ అవుతాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పుడు తన గురువు బాటలోనే బుచ్చిబాబు సన కూడా ఈ పాటను సినిమాకే హైలైట్‌గా ప్లాన్ చేశారు. ఈ పాట థియేటర్లలో ప్రేక్షకులను సీట్ల నుంచి లేచి డాన్స్ చేసేలా చేస్తుందని, అలాగే సినిమా కథలో ఈ పాట చాలా కీలకం కాబోతోందని సమాచారం. పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సంయుక్త మీనన్ గ్లామర్ పెద్ది సినిమాకు మరో బూస్టప్‌గా మారనుంది. మరి ఈ మలయాళ బ్యూటీ తన మాస్ యాంగిల్‌తో టాలీవుడ్‌ను ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి!

## చిరుతో బాబీ సినిమా.. నెగెటివ్ రోల్‌లో డింపుల్ హయతి



టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 'వాల్తేరు వీరయ్య'తో మ్యాజిక్ చేసిన మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి మళ్ళీ చేతులు కలిపారు. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులను ముగించుకుని షూటింగ్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, బాలీవుడ్ నటుడు అనురాగ్ కశ్యప్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. ఇక ఈ సినిమాలో చిరు సరసన ప్రియమణి హీరోయిన్‌గా నటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి తాజాగా వినిపిస్తున్న ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.

ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం బోల్డ్ బ్యూటీ డింపుల్ హయాతిని ఎంపిక చేసినట్లు సమాచారం. సాధారణంగా డింపుల్ హయాతి అంటే గ్లామర్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్. కానీ బాబీ ఈ సినిమాలో ఆమెను సరికొత్తగా చూపించబోతున్నారట. ఇందులో ఆమె హీరోయిన్ కాదు అని, నెగిటివ్ షేడ్స్ ఉన్న ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తుందని తెలుస్తోంది. మెగాస్టార్ వంటి దిగ్గజ నటుడికి ఎదురు నిలిచే పాత్ర కావడంతో డింపుల్ రోల్ చాలా ఇంటెన్సివ్‌గా ఉండబోతోందట. ఈ డిఫరెంట్ కాస్టింగ్ సినిమాకు పెద్ద ప్లస్ అవుతుందని ఫిలిం నగర్ వర్గాలు భావిస్తున్నాయి. కమెగాస్టార్ ఒక సరికొత్త లుక్‌లో కనిపించబోతున్నారని, బాబీ ఈ పాత్రను చాలా స్టైలిష్‌గా డిజైన్ చేశారని టాక్.


## ప్రియాంక చోప్రా 'సిటాడెల్ 2' వచ్చేస్తోంది..




గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ప్రధాన పాత్రలో నటించిన యాక్షన్ సిరీస్ 'సిటాడెల్' రెండో సీజన్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ప్రైమ్ వీడియో శుభవార్త చెప్పింది. ఈ స్పై థ్రిల్లర్ సిరీస్ సీజన్ 2 విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. యాక్షన్ ప్యాక్డ్ ట్రైలర్‌ను విడుదల చేస్తూ, 2026 మే 6న అన్ని ఎపిసోడ్లను ఒకేసారి ఓటీటీలో రిలీజ్ చేయనున్నట్లు తెలిపింది.

ప్రపంచవ్యాప్తంగా 240కి పైగా దేశాల్లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. "కొత్త టీమ్. కొత్త మిషన్. సిటాడెల్ కొత్త సీజన్. మే 6న కేవలం ప్రైమ్ వీడియోలో" అంటూ మేకర్స్ సోషల్ మీడియాలో ఈ విషయాన్ని పంచుకున్నారు. మొదటి సీజన్ కథకు కొనసాగింపుగా సీజన్ 2 ఉండనుంది. శక్తివంతమైన కుటుంబాల అండతో నడిచే మాంటికోర్ అనే సంస్థ చేతిలో నాశనమైన 'సిటాడెల్' అనే గూఢచార సంస్థ ఏజెంట్ల కథే ఇది. మాంటికోర్ నుంచి కొత్త ముప్పు ఎదురవ్వడంతో, మాజీ ఏజెంట్లయిన మేసన్ కేన్ (రిచర్డ్ మ్యాడెన్), నదియా సిన్హ్ (ప్రియాంక చోప్రా), బెర్నార్డ్ ఓర్లిక్ (స్టాన్లీ టుస్సి) మళ్లీ రంగంలోకి దిగుతారు. ఈసారి మానవాళి భవిష్యత్తును మార్చేసే ఓ కుట్రను ఆపేందుకు, ప్రపంచవ్యాప్తంగా కొత్త ఏజెంట్లను నియమించుకుని ఒక టీమ్‌ను సిద్ధం చేసే మిషన్‌ను వీరు చేపడతారు. మొదటి సీజన్‌లో కనిపించిన లెస్లీ మ్యాన్‌విల్, యాష్లీ కమింగ్స్ వంటి వారు ఈ సీజన్‌లోనూ కొనసాగనున్నారు. వీరితో పాటు మెర్లే డాండ్రిడ్జ్, గాబ్రియేల్ లియోన్ వంటి కొత్త నటీనటులు కూడా చేరారు. రూసో బ్రదర్స్‌కు చెందిన ఏజీబీవో, అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ ఈ సిరీస్‌ను నిర్మించాయి. డేవిడ్ వెయిల్ షోరన్నర్‌గా వ్యవహరిస్తున్నారు.

## అశోక్ గల్లా సినిమాలో శివాత్మిక అదిరిపోయే రోల్!



టాలీవుడ్ వెండితెరపై తనకంటూ ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న నటి శివాత్మిక రాజశేఖర్. 'దొరసాని' సినిమాతో పద్ధతైన తెలుగు అమ్మాయిగా పరిచయమై, తన సహజసిద్ధమైన నటనతో అనతి కాలం లోనే విమర్శకుల ప్రశంసలు అందుకుంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ఆస్కారం ఉన్న వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ తండ్రికితగ్గ తనయగా పేరు తెచ్చుకుంటోంది. ప్రస్తుతం యంగ్ హీరో అశోక్ గల్లా సరసన 'వింటారా సరదాగా' చిత్రంలో ఆమె ఒక కీలక పాత్ర పోషిస్తోంది. గత కొద్ది రోజులుగా ఆమె ఈ సినిమాలో నటిస్తుందన్న వార్తలుసోషల్ మీడియాలో చక్కర్లు కొడుతు న్నా, మేకర్స్ మాత్రం చాలా సస్పెన్స్ మెయింటైన్ చేస్తూ వచ్చారు. చిత్ర బృందం ఆమెకు వెల్కమ్ చెబుతూ అధికారికంగా కన్ఫర్మ్ చేయడంతో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఇక హీరో అశోక్ గల్లా కూడా ఆమెకు విషెస్ చెప్పడం విశేషం. కాగా.. సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఎప్పుడూ కంటెంట్ విషయంలో రాజీ పడవు. అలాంటి బ్యానర్‌లో శివాత్మిక లాంటి టాలెంటెడ్ నటి ఒక ముఖ్య పాత్రకు ఎంపికైందంటే, ఖచ్చితంగా ఆ క్యారెక్టర్‌లో ఏదో గొప్ప విషయం ఉండే ఉంటుంది. విజయ్ బుల్గానిన్ మెలోడీస్ లో శివాత్మికపై చిత్రీకరించే పాటలు కూడా సినిమాకు మేజర్ హైలైట్ కానున్నాయి. మొత్తానికి, 'వింటారా సరదాగా' టీమ్ శివాత్మికను బర్త్ డే సర్ ప్రైజ్‌తో ఫుల్ జోష్‌లోకి తీసుకువచ్చారు. వెండితెరపై ఆమె తన నటనతో మరోసారి మ్యాజిక్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. కాగా.. ఈ చిత్రాన్ని ఉద్భవ్ రఘు తెరకెక్కిస్తుండగా.. శ్రీగౌరి ప్రియ అశోక్ గల్లా సరసన హీరోయిన్‌గా నటిస్తోంది.

## కొత్త గృహంలోకి ప్రవేశించనున్న బన్నీ

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో తన క్రేజ్‌ను రోజు రోజుకు పెంచుకుంటూ, సంపాదనలోనూ కొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. 'పుష్ప' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన, సినిమాల ద్వారా మాత్రమే కాకుండా బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు, భారీ రెమ్యునరేషన్లతో టాలీవుడ్‌లో అత్యధిక ఆదాయం పొందుతున్న నటులలో ఒకరిగా నిలిచారు. ఈ విజయాల కి తగ్గట్టుగానే ఆయన జీవనశైలిని కూడా విలాసవంతంగా తీర్చిదిద్దు కుంటున్నారు. ఇప్పటికే సినీ రంగంలోనే కాకుండావ్యాపార రంగం లో కూడా అడుగుపెట్టిన బన్నీ, 'అల్లు స్టూడియోస్' నిర్మాణంతో తన విజన్‌ను చూపించారు. ఇప్పుడు అదే స్థాయిలో తన వ్యక్తిగత జీవితంలో కూడా ఓ భారీ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన జూబ్లీహి ల్స్‌లో ఆయన నిర్మిస్తున్న కొత్త మేన్షన్ ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లగ్జరీ హౌస్ సుమారు 4 వేల చదరపు గజాలవిస్తీర్ణంలో నిర్మితమవుతోంది. అత్యాధునిక సదుపాయాలు, ప్రీమియం ఇంటీరియర్స్, ప్రత్యేక డిజైన్‌లతో ఈ ఇంటిని అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా ఈ మేన్షన్ నిర్మాణానికి దాదాపు రూ.80 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నట్లు సమాచా రం. ఇది పూర్తయితే జూబ్లీహిల్స్‌లోనే అత్యంత ఖరీదైన మరియు స్టైలిష్ ఇళ్లలో ఒకటిగా నిలవనుంది. ఇది మెగాస్టార్ చిరంజీవి నివాసానికి సమీపంలోనే ఉండటం.సినీ కుటుంబం మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈ ఇంటి లొకేషన్ కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. ప్రస్తుతం ఈ నిర్మాణం తుదిదశకు చేరుకోగా, ఈ ఏడాది చివర్లో అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి గృహప్రవేశం చేయనున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ నిర్మిస్తున్న ఈ కొత్త మేన్షన్ కేవలం ఒక ఇల్లు మాత్రమే కాదు.. ఆయన సాధించిన విజయాలకు ప్రతీకగా నిలిచే ఒక ల్యాండ్‌మార్క్‌గా మారబోతోందని అభిమానులు భావిస్తున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215